


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 02-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 332 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ప్రతీ భారతీయుడి ఇంటి గుమ్మంలోకే

# బ్యాంకింగ్ సేవలు

- సుకన్య సమృద్ధి యోజన విస్తరణకే ఈ సేవలు
- బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్ల రంగంలో విప్లవం
- అన్ని పోస్టాఫీసులు ఐపీపీబీ సిస్టమ్‌తో అనుసంధానం
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : ప్రతి భారతీయుడి ఇంటి గుమ్మంలోకి బ్యాంకింగ్ సేవలను తీసుకెళ్ళే భారతీయ తపాలా శాఖ చెల్లింపుల బ్యాంక్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు.

ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో ఐపీపీబీని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐపీపీబీ బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్స్ రంగంలో విప్లవం సృష్టిస్తుందన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాలకు సైతం చేరుతుందన్నారు. బ్యాంకు, బ్యాంకింగ్ సేవలు దేశంలోని ప్రతి ఒక్కరికీ తమ ముంగిట్లోనే అందుబాటులోకి వస్తాయన్నారు.

ఐపీపీబీ రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తరువాయి 2లో..

# 'బంగారు' భారత్

### బాక్సింగ్, బ్రిడ్జ్‌లో స్వర్ణం .. ఆసియా క్రీడల్లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన

### స్వర్ణాలు 15, రజతాలు 23, కాంస్యాలు 29



వార్త 8వ పేజీలో..

# ఎస్‌బీఐ ఖాతాదారులకు చేదువార్త!

### గృహ, వాహన, ఇతర రుణాలపై భారం .. రుణాలపై వడ్డీరేటు 0.2% పెంపు

న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణాలపై వడ్డీరేట్లను స్వల్పంగా పెంచింది. గృహ, వాహన, ఇతర రుణాలపై ఈ భారం పడనుంది. ఈ మేరకు 0.2శాతం వడ్డీ రేటును పెంచుతున్నట్లు శనివారం ఎస్‌బీఐ అధికారులు తెలిపారు. పెంచిన ఈ రేట్లన్నీ శనివారం నుంచి అమలు కానున్నాయి. దీంతో తరువాయి 2లో..



# సంక్షేమ పథకాల రూపకర్త వైఎస్‌ఆర్

- అందుకే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర
- వైకాపా అధికార ప్రతినిథి అంబటి రాంబాబు



విజయవాడ: సంక్షేమ పథకాల రూపకర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డేనని, అందుకే వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని వైఎస్‌ఆర్‌సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. విజయవాడలోని తరువాయి 2లో..

### చోడవరం షుగర్ ఫాక్టరీని

# లాభాల బాట నడిపిస్తా

- త్రినాథ్ ఆత్మహత్యకు సీఎం కారణం కాదా?
- ఆనాడే కేంద్రం నుంచి బయటకు వచ్చి ఉంటే హోదా వచ్చేది కాదా?
- చోడవరం బహిరంగ సభలో వైఎస్ జగన్



చోడవరం: అధికారంలోకి రాగానే విద్యా శాఖను బలోపేతం చేస్తామని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. శనివారం చోడవరం మండలం గంధవరం గ్రామం నుండి వెంకన్నపాలెం, అంబేరుపురం, గోవాడ, గజపతినగరం మీదుగా చోడవరం చేరుకున్నారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గోవాడలో చక్కెర ఫ్యాక్టరీ అప్పట్లో నష్టాల్లో కూరుకుపోయిందని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చక్కెర ఫ్యాక్టరీని పునఃప్రారంభింపజేశారు. యాజమాన్యం మాత్రం ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తోందన్నారు. తరువాయి 7లో..

# తెలంగాణకు 'ముందస్తు'!

### రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్: తెలంగాణలో ముందస్తు ఎన్నికలపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు నాకు తెలిసి 2018లోనే జరిగే అవకాశముంది. రేపటి మంత్రి వర్గ సమావేశంలో ప్రగతి నివేదన సభ గురించి మాత్రమే చర్చ ఉంటుంది అని స్పష్టం చేశారు. తెలంగాణలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు తుమ్మల ప్రకటన మరింత బలం చేకూర్చేవిధంగా ఉంది. ఓ వైపు తెరాస ప్రగతి నివేదన సభ, అధికారుల బదిలీల ప్రక్రియ, వివిధ వర్గాలకు సీఎం వరాలు ప్రకటించడం వంటి అంశాలు ముందస్తు ఎన్నికల హడావుడికి సంకేతాలుగా కనిపిస్తున్నాయి.






# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోండి

- వ్యాధి ప్రబలిత ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలి
- జిల్లా కలెక్టర్లు, వైద్యాధికార్లకు సూచనలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్
జివిఎంసి కమిషనర్ నారాయణన్, ఇతర అధికారులు



విశాఖపట్నం: సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ ఇటీవల కాలంలో ఎక్కువగా వ్యాపిస్తున్నాయని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి వ్యాధులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క అధికారిపై ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం సాయంత్రం సీజనల్ వ్యాధులపై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం జిల్లాల కలెక్టర్లు, వైద్యాధి కారులు జివిఎంసి, పంచాయితీ రాజ్ అధికారులతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ రెండు నెలలలో 1196 మలేరియా, డెంగ్యూ కేసులు నమోదైనట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో పర్యటించి ప్రజలలో అవగాహన కల్గించడం, నీటి నిల్వలు లేకుండా చూడడం ప్రత్యేక వైద్య బృందాలతో మెడికల్ క్యాంపులు నిర్వహించడం, మొబైల్ వ్యానుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పారిశుధ్యం, క్లోరినేషన్, యాంటి లార్వా ఆపరేషన్ చేయడం, వ్యాధులను గుర్తించిన ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి వ్యాధులపై అవహాహన కల్పించి శత శాతం వ్యాధులను నివారించడానికి చర్యలు చేపట్టాలన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఈ రెండు నెలలలోనే డెంగ్యూ వ్యాధులు అధికంగా నమోదయ్యాయని అన్నారు. సోమవారం ఉదయం టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తానని ఆ రోజు తరువాత ఏమైనా కొత్త కేసులు నమోదైనట్లు తన తరువాయి 2లో..






# ప్రాంగణ నియామకాలలో కంపెనీల ప్రాధాన్యతలు మార్పు

## గీతం ఎసిఎమ్ వార్షిక సభలో ప్రొఫెసర్ లక్ష్మీప్రసాద్



సాగర్‌నగర్ : ప్రాంగణ నియామకాలలో ఇంజనీరింగ్ కోర్సులు అభ్యసిస్తున్న వారిని ఎంపిక చేసుకోవడంలో రిక్రూటింగ్ కంపెనీలు ఏటా తమ పంథాను మార్చుకుంటున్నాయని ముఖ్యంగా సాంకేతిక మార్పులపై నిరంతరం అద్యయనం చేస్తూ అవగాహన పెంచుకునేవారిని ఏరికోరి ఎంపిక చేసుకుంటున్నాయని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ తెలిపారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి అనుబంధంగా గల అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ మిషినరీ(ఎసిఎమ్) విద్యార్ధి విభాగం వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ప్రాంగణ నియామకాలకు సహితం అఖిల భారత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం ద్వారా ప్రతిభగల వారిని ప్రముఖ సంస్థలు ఎంపిక చేసుకోవడానికి సిద్ధం అవుతున్నాయన్నారు.ఇంజనీరింగ్ కోర్సు అభ్యసంచడం ద్వారా తమ లక్ష్యం ఏమిటనేది స్పష్టతతో ఉండాలన్నారు. ప్రతిది తేలికగా తీసుకునే మనస్తత్వం నుంచి బయటకు రావాలని లక్ష్యాలు ఉన్నతంగా నిర్దేశించుకోవాలని సూచించారు.

ఫ్లూయింట్ గ్రిడ్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ మురళీకృష్ణ జ్ఞానమణి బహళజాతి సంస్థల పోటీని తట్టుకుని తమ సంస్థ ఎలా ఎదుగుతోంది వివరించారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు బిల్లింగ్ విధానంలో మార్పులు తేవడం నుంచి ఆకర్షణీయ నగరాలలో చేపడుతున్న ప్రాజెక్టుల వరకు ఎదురవుతున్న సవాళ్ళను విద్యార్ధులకు తెలిపారు. కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి అధ్యక్షత వహించారు.

# చురుగ్గా బహుళ అంతస్థుల నిర్మాణాలు

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని రామ్‌నగర్ జాతీయ రహదారి సమీపంలో బహుళ అంతస్తుల పనులు చురుగ్గా జరుగుతున్నారు. సెప్టెంబర్ నుంచే అర్హులకు ఏయే ప్లాట్లు మంజూరు చేయాలనేది లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం తొలిసారిగా పేదలకు నిర్మిస్తున్న ఈ బహుళ అంతస్తుల నిర్మాణ పనులు నిబంధనల ప్రకారం శరవేగంగా చేయాలని సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ వద్ద

# ఎపియూడబ్ల్యూజె ధర్నా



విజయనగరం : ఐజేయూ, ఎపిడబ్ల్యూజె రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ శనివారం ఉదయం కలెక్టరేట్ వద్ద ఎపిడబ్ల్యుజె జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం జరిగాయి. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి.మహాపాత్రో మాట్లాడుతూ అక్రిడిటేషన్, రేషన్ కార్డు, మూడేళ్ల సీనియారిటీలతో నిమిత్తం లేకుండాజర్నలిస్టులందరికీ పట్టాలతో కూడిన ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ న్యాయమైనవని, వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలన్నారు. జర్నలిస్టుల హెల్త్‌కార్డులను అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనుమతించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వేజ్ బోర్డును అమలు చేయాలని కోరారు. ప్రతి నియోజక వర్గం కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవనాలను నిర్మించాలని పాత్రో డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లన్నింటిపైనా జెసి వెంకటరమణారెడ్డికి వినతిపత్రం ద్వారా తెలిపామని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జేసీ వెంకటరమణారెడ్డికి యూనియన్ నాయకులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు శివప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మజ్జి వాసుదేవరావు, యూనియన్ నాయకులు ఎంఎస్ఎన్ రాజు, లింగాల నర్సింగరావు, పంచాది అప్పారావు, మంత్రిప్రగడ రవికుమార్, ఎం.విజయభాస్కర్, దాలిరాజు, జివి శివప్రసాద్, కిశోర్, అశోక్, ఎస్ శ్రీనివాసరావు, రెడ్డి భుజంగరావులతో పాటు జిల్లా నలుమూలల నుండి హాజరైన జర్నలిస్టులు, నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వరా?....లోక్‌సత్తా ప్రశ్న



విజయనగరం : రాష్ట్ర వ్యాపితంగా ఖాళీగా ఉన్న జేఎల్, డి.ఎల్, లైబ్రరీయన్ , డిఎస్సీ ఉద్యోగాలు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ మేరకు కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని లోక్‌సత్తా నియోజకవర్గ అధ్యక్షులు రొక్కం గురునాధరావు డిమాండ్ చేశారు. శనివారం జిలాలో నిరుద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు మూతపడ్డాయని తద్వారా నిరుద్యోగం తీవ్రరూపం దాల్చిందని అన్నారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి అనేక మంది విద్యార్ధులు వివిధ కోచింగ్ కేంద్రాల్లో శిక్షణ తీసుకుని ఖాళాగా ఉన్నారని తెలిపారు. పార్టీ కార్యదర్శి లంక లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎ.పి.పి.ఎస్ క్యాలండర్ రూపొందించాలని కోరారు. త మేరకు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ నిరుద్యోగ యువత అశోక్‌గజపతిరాజుకు లేఖలు రాస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు శ్రీను, కృష్ణ, శ్రీహరి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీక్షేత్రమ్‌లో సువర్ణ పుష్పార్చన



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహాలక్ష్మికి సువర్ణపుష్పార్చన జరిగింది. దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు కలసి అమ్మవారిని బంగారుపుష్పాలతో పూజచేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో సిబ్బందని నియమించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించండి




అనంతగిరి : బాలికల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడంలో గాలికి వదేలిసిన అధికారులు మండలంలో టోకురులో, కొత్తగా ఏర్పాటు చేసిన బాలికల పాఠశాల లో అధికారులు ఎటువంటి కనిషా మౌళిక వసతులు కల్పించకుండా బాలికల వసతి గృహం ఏర్పాటు చేసి గాలికి వదిలేయడం సమంజసం కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అలాగే బాలికల పాఠశాలలో వాస్తవానికి మహిళా సిబ్బంది ని పూర్తి స్థాయిలో నియమించక పోవడం ,పాఠశాల చుట్టు రక్షణ గోడ లేకపోవడంతో బాలికలకల హక్కు ఉల్లంఘన జరిగినట్టు కాదా హక్కులు కాపాడవలసిన అధికారులు హక్కులను కాలరాయడం సరి అయిన పద్ధతి కాదని గ్రామస్థులు వాపోతున్నారు.

సత్వరమే పాఠశాలలో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించి పూర్తి స్థాయి మాహిళ సిబ్బంది ఏర్పాటు చేయాలని వార్డెన్ మహిళ సిబ్బంది ఒక్కరే ఉండడంతో రక్షణ కరవవుతోందని రక్షణగొడ లేకపోవడం విద్యార్ధునులకు ఏమైనా జరగ వచ్చని ఏమైనా జరిగితే అధికారులే బాధ్యత వాహించాలని స్థానికులు ,సర్పంచ్ సోము టీడీపి మండల వైస్ ప్రెసిడెంట్ దొను గోవిందరావు మోసియా , ఎస్ దొనులు డిమాండ్ చేశారు.

# ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు పింఛన్లు పంపిణి



భీమునిపట్నం : శనివారం భీమిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన మత్స్యకారులు మరియు ఒంటరి మహిళలకు పింఛన్లు మంత్రివర్యులు

గంటా శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఆదారం లేకుండా ఒంటరి జీవితాలు గడుపుతున్న మహిళలను గుర్తించి తెలుగుదేశం పార్టీ వారికి నెల నెల పించన్లు ఇచ్చే ఏర్పాటు ముఖ్యమంత్రి చేసారని, అలాగే సముద్రం వేట వెళ్లిన వారు సముద్రం లో ఎన్నో ఆటు పోటులను ఎదుర్కొని చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్నారని. వారి లో ఏబై సంవత్సరం నిండిన మత్యకారులకు కూడా నెల నెల పించన్లు ఇస్తున్నారని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, అధికారులు తహసిల్దార్ గంగాదర రావు, విస్తరణ అధికారి కుమార్, భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్,సానిటేషన్ ప్రత్యేక అధికారి వు.వి.సూర్యనారాయణ. భీమిలి మండల ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్, భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు, జెడ్పీటీసీ అప్పారావు , జిల్లా పశుగణాబివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర నాయుడు, కోరాడ రాజబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు జహనారా, మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ ఏఎంసీ డైరెక్టర్ శీరపు రమణ, యోగి, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, కోండ్రు శేఖర్, కెఎస్ఎమ్ సుధాకర్, మత్స్యకారులు మత్స్యకార నాయకులు, మహిళలు, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సి.ఎస్.టి డి.టిగా జయ



భీమునిపట్నం : భీమిలి సి.ఎస్.టి. డిప్యూటీ తాసిల్దార్ గా కె.జయ బాధ్యతలు స్వీకరించారు.ఆమె యలమంచిలి లో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేసి ఇక్కడకి బదిలీ పై వచ్చారు . ఇక్కడ విదులు నిర్వహించిన కోటేశ్వరరావు నక్కపల్లి కి బదిలీ పై వెళ్ళారు.

**మొదటి పేజీ తరువాయి**

## ప్రతీ భారతీయుడి ఇంటి గుమ్మంలోకే బ్యాంకింగ్ సేవలు

అన్నారు. సుకన్య సమృద్ధి యోజనను విస్తరించడానికి ఈ బ్యాంకులు దోహదపడతాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న తపాలా కార్యాలయాలు, దాదాపు 3 లక్షల మంది గ్రామీణ తపాలా సేవకుల ద్వారా ఈ సేవలు ప్రజలకు అందుతాయి.

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) పేరుతో ఈ కార్యకలాపాలు జరుగుతాయి. రుణాలివ్వడం మినహా మిగతా కార్యకలాపాలన్నీ ఇతర బ్యాంకుల కార్యకలాపాల మాదిరిగానే ఉంటాయి. అయితే ఇవన్నీ స్వల్ప స్థాయిలో జరుగుతాయి. ఐపీపీబీలు డబ్బు జమ చేసుకుంటాయి కానీ రుణాలివ్వవు, క్రెడిట్ కార్డులను జారీ చేయవు. ఐపీపీబీ ఖాతాదారులు రూ.1 లక్ష వరకు డిపాజిట్ చేసుకోవచ్చు. మొబైల్ పేమెంట్స్, ట్రాన్స్‌ఫర్స్, పర్చేజెస్ చేసుకోవచ్చు. ఏటీఎం/డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్, థర్డ్ పార్టీ ట్రాన్స్‌ఫర్స్ వంటి సదుపాయాలు పొందవచ్చు.

డిసెంబరు 31నాటికి దేశంలోని అన్ని తపాలా కార్యాలయాలను ఐపీపీబీ సిస్టమ్‌తో అనుసంధానం చేస్తారు. ఐపీపీబీ 650 శాఖలు, 3,250 యాక్సెస్ పాయింట్లు, 1.55 లక్షల తపాలా కార్యాలయాలు ఈ సిస్టమ్‌లో ఉన్నాయి.

## ఎస్‌బీఐ ఖాతాదారులకు చేదువార్త!

ఎస్‌బీఐ ఉపాంత నిధుల వ్యయ ఆధారిత రుణ రేటు (ఎంసీఎల్ఆర్) 8.1శాతానికి చేరింది. దీంతో గృహ, వాహన రుణాలు మరింత ప్రియం కానున్నాయి. మూడేళ్ల కాలపరిమితి కలిగిన అన్ని రుణాలపైనా 20 బేసిన్ పాయింట్లను ఎస్‌బీఐ పెంచింది. దీంతో ఏడాది కాలపరిమితి గల రుణాలపై వడ్డీ రేటు 8.25 శాతం నుంచి 8.45 శాతానికి పెరిగింది. మూడేళ్ల కాలపరిమితి కలిగిన రుణాలపై 8.45 శాతం నుంచి 8.55 శాతానికి చేరింది. గత నెలలో ఆర్‌బీఐ ద్రవ్య పరపతి సమీక్ష సందర్భంగా రేపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచిన సంగతి తెలిసిందే. తదనుగుణంగా ఎస్‌బీఐ రుణాలపై వడ్డీరేట్లను స్వల్పంగా పెంచింది.

## సంక్షేమ పథకాల రూపకర్త వైఎస్ఆర్

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైఎస్సార్ మరణం ఒక విషాదమని, మైనార్టీల గురించి ఆలోచించిన తొలి సీఎం వైఎస్సారేనని అన్నారు. వైఎస్సార్ హమారా అని ముస్లిం సోదరులు తమ గుండెల్లో దాచుకున్నారని చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు కట్టడానికి అవసరమైన అన్ని అనుమతులు తీసుకువచ్చింది వైఎస్ రాజశేఖర్ రెడ్డియేనని, ఆయన పుణ్యమే పోలవరం అని స్పష్టం చేశారు. తొమ్మిదో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఊరూ వాడా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన మరణం తట్టుకోలేక అనేక మంది గుండెలవిసేలా రోదించారని, మరికొందరు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తే తప్పా, ఇది ప్రజాస్వామ్య దేశం కాదా అని ప్రశ్నించారు. డిమాండ్స్ కోసం అడిగితే కేసులు పెట్టి వేధిస్తారా అని సూటిగా అడిగారు. ముస్లిం ద్రోహి చంద్రబాబు అని, బీజేపీతో అంట కాగింది వాస్తవం కాదా ప్రశ్నించారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోండి

దృష్టికి వస్తే నేరుగా తాను ఆ ప్రాంతానికి వస్తానని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ మూడు నెలలలో పట్టణం, నగరం, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలలో ఏంటీ లార్వా ఆపరేషన్లు ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరిగిందన్నారు. ఎక్కడా నీటి నిల్వలు లేకుండా ఆయా ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పంచాయితీ రాజ్, వైద్య శాఖల సిబ్బంది శతశాతం ఇంటింటికీ వెళ్లి ఫాగింగ్ చేయడం జరుగుతున్నదన్నారు. ఈ మూడు నెలలలో 33 డెంగ్యూ కేసులు వచ్చినట్లు పత్రికలలో ప్రచురించబడ్డాయని, వాటిలో 6 కేసులు కేజిహెచ్ ల్యాబ్‌లో నిర్ధారణ అయ్యాయన్నారు. ఎప్పటికప్పుడు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి పూర్తి వివరాలను తెలియజేయడం జరుగుచున్నదన్నారు. జివిఎంసి పరిధిలో 20 మొబైల్ వాహానాలలో కరపత్రాలతో విస్తృత ప్రచారాన్ని కల్పిస్తున్నామని ఏజెన్సీ ప్రాంత ఆసుపత్రులలో సరిపడా వైద్యులు, అంబులెన్స్‌లు, మందులు అందుబాటులో వున్నాయని, ఎటువంటి సమస్యలు లేవని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రమేష్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డా. అర్జున్, డిసిహెచ్ఎస్ డా. నాయక్, సిఎంఓ డా. హేమంత్, డిపిఓ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛ కోసం జర్నలిస్టుల ఆందోళన

నర్సీపట్నం: మీడియా స్వేచ్ఛ కోసం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపుమేరకు ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయం జర్నలిస్టులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజె నాయకులు మాట్లాడుతూ అక్రిడిటేషన్లతో నిమిత్తం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్‌బిఎల్. స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము స్టేట్ కౌన్సిల్ సభ్యులు పి సత్యనారాయణ, ఎస్ చిన్న నాయుడు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎడి బాబు, ఎం రాజు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నర్సీపట్నం అధ్యక్షులు ఎల్ శివకుమార్, కార్యదర్శి చింతల కిషోర్ కుమార్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్నా చౌక్‌లో నాల్గవ రోజు సాగిన దీక్ష

అనకాపల్లి: జనసేన ఆధ్వర్యంలో విజయవాడ దర్నా చౌక్‌లో కొనసాగుతున్న దీక్ష నాల్గవ రోజుకు చేరింది. జనసేన అనకాపల్లి నియోజకవర్గం నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆందోళనకు జైభీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు కురువిళ్ల భాను చందర్ తన సైన్యంతో దర్నాకు విచ్చేసి సంఘీభావం తెలిపారు. వివిరమణ కోపరేటీవ్ సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, డిమాండ్ చేస్తూ మూడు రోజులుగా ఈ ఆందోళన కొనసాగుతున్న ప్రభుత్వం నుండి చలనం లేకపోవడం అన్యాయమని, సీతారాం ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరుచేసి, రైతాంగాన్ని కార్మికులను, ఆదుకోవాలని, విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లికి చెందిన జనసేన కార్యకర్తలు నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ ఎల్ ఆర్ మేళాకు మంచి స్పందన

అనకాపల్లి: పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం ఏర్పాటుచేసిన ఎల్ఎల్ఆర్ మేళాకు అనూహ్యస్పందన లభించింది. పెద్ద ఎత్తున యువకులు ఈ మేళాలో పాల్గొని, ధరఖాస్తు చేసుకున్నారు.

ఆర్టీవో అధికారులు నిర్వహించి పరీక్షలు పాల్గొన్నారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ చొరవతో నిర్వ హించిన ఈ మేళ ఆది, సోమవారాల్లో కూడా జరుగుతుందని ఆర్టీఏ అధికారులు వేణుగోపాల రావు తదితరులు చెప్పారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆరీఏ కార్యలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తాం

## ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

యలమంచిలి: సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తామని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, విశాఖ రూరల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలములోని పెదకలవలా పల్లి, వై.లోవ గ్రామాలలో తెలుగు దేశం పార్టీ చేపట్టిన గ్రామ దర్శిని - గ్రామ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులను కలిసి వారి అవసరములను, సమస్యలను అడిగి తెలుసుకొన్నారు, కార్యక్రమంలో భాగంగా పెదకలవలా పల్లి, కొప్పుగుండుపాలెం, రాంబిల్లి గ్రామాల ఎన్.ఏ.ఓ.బి.ప్రాజెక్టులోని పవర్ లైన్ నిర్వాసితుల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షురాలు, మండల పార్టీ ప్రెసిడెంట్, స్థానిక మాజీ సర్పంచ్, ఎం.పి.టి.సి.సభ్యులు, తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా అందజేత

## పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం
## ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకే చంద్రన్న బీమా
## రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెం : పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏమూలనైనా ఎవరైనా ఆపదలో ఉన్నారంటే వారిని ఆదుకునేందుకే చంద్రన్న బీమా పథకం ప్రవేశపెట్టబడిందని అన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దయార్ద్ర హృదయుడని అన్నారు.

స్థానిక జివిఎంసి పరిధి 37వ వార్డు ఇందిరానగర్ -1 గ్రామంలో నివసిస్తున్న మహిళ అక్కాపు సరోజిని అనారోగ్యంతో మరణించింది. 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు మృతురాలి కుమారుడైన వినోద్ కుమార్‌కు చంద్రన్న బీమా 5,000/- రూపాయలు అందజేశారు. మిగిలిన బీమా డబ్బులు తమ ఖాతాలోకి త్వరలోనే జమ చేయిస్తామని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో మిత్ర సభ్యురాలు ధనలక్ష్మి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డులలో డ్రెయిన్లు, కాలువలశుభ్రతకు ప్రాధాన్యత

## కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : వార్డులలో డ్రెయిన్లు, కాలువల శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆరవజోన్‌కు చెందిన 67వ వార్డులో కాకానినగర్, జయప్రకాష్‌నగర్‌లలో శనివారం పర్యటించి పలుసూచనలు చేశారు. కాకానినగర్ మెయిన్ రోడ్, ఏరియా అకౌంట్స్ కార్యాలయం బయట చెత్త పోగులుగా ఉండడాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారిపై చెత్త పోగులు ఉండడాన్ని గమనించి ఏరోజుకారోజు చెత్త పోగులు ఎత్తి పరిశుభ్రతకు దోహదపడాలని ఆదేశించారు. అనంతరం కాలువలు పరిశీలించారు. జయప్రకాష్‌నగర్ స్థానికుల విజ్ఞప్తి మేరకు గెడ్డను పరిశీలించి సత్వరం తాత్కాలిక చర్యలు చేపట్టి ఇబ్బంది లేకుండా చూడాలని ఇ.ఇ నరసింహారావును ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.40 లక్షలతో గెడ్డ పనులు చేపట్టడానికి చర్యలు చేపట్టినప్పటికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేనందున జాప్యం జరుగుతున్నట్లు వివరించారు. అనంతరం బుచ్చిరాజుపాలెం యస్.యస్.నిలయం వద్ద చెత్తను ఎత్తకుండా వదలి వేసినట్లు గుర్తించి సత్వరం పరిశుభ్రపరచాలని ఆదేశించారు. తదుపరి యస్.యస్ నిలయం వద్ద మురుగు రోడ్డుపైకి రావడం చూడి వెంటనే చెత్తను తొలగించాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్‌కమిషనర్ సత్యనారాయణ, ఇ.ఇ నరసింహారావు, ఏసిపి రామలింగేశ్వరరెడ్డి, యస్.ఐ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్ పాస్‌లు , రాత పుస్తకాలు పంపిణీ



విశాఖ సిటీ : వైకాపా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు సీతమ్మధార ప్రాంతంలో గల గురుద్వార్ వి.బి.వి. ఉన్నత పాఠశాల, టి.పి.టి కొలనీలో జీవీఎంసీ పాఠశాల, నక్కవానిపాలెం జీవీఎంసీ పాఠ శాలలు సందర్శించి తన సొంత నిధులతో సమకూర్చిన బస్ పాస్‌లు మరియు రాత పుస్తకాలు విద్యార్థులకు ఉచితముగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి పౌరులని ఇలాంటి విద్యార్థులకు చేయూత అందించడంలో చాలా సంతృప్తి ఉందని స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులందరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా 11 వార్డు అధ్యక్షుడు ఎల్లాజి రావు, 14 వార్డు నాయకులు జి.వి. రమణారెడ్డి, రవికుమార్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దొండపర్తిలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం




విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం 15వ వార్డు దొండపర్తిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో అరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. దొండపర్తిలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం 200 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 230 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు అల్లూరి సత్యానారాయణ రెడ్డి,పి.ఎల్.ప్రసాద్, సింహాచలం, లక్ష్మి శివప్రసాద్, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామా రెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేద పెండ్లి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం



మాధవధార : గ్రేటర్ విశాఖ 39వ వార్డు తెన్నేటి నగర్ ప్రాంతానికి చెందిన బాగాది ధనంజయ రావు,సుశీల దంపతుల కుమార్తె పావని వివాహం సందర్భంగా శనివారం ఉదయం తాళిబొట్టు, చీర,పసుపు కుంకుమను ఆర్థిక సహాయంగా తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాధవధార శ్రీ మాధవ యువజన సమాజం మార్కెటింగ్ ఛైర్మన్, మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నంబల్లా ఈశ్వర్ రావు అందజేశారు.

ఈ సందర్భంగా ఈశ్వర రావు మాట్లాడుతూ 39వ వార్డు ప్రాంతాలైన మాధవధార, కలింగనగర్, తెన్నేటినగర్ తదితర ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు భవిష్యత్తులో మరిన్నీ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో 39వ వార్డు ప్రజలు పాల్గున్నారు.

# రామనారాయణంలో విశేషపూజలు

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో విశేషపూజలు నిర్వహించారు. లక్ష్మీదేవికి గాజులతో అలంకరించి, వెండి తులసీదళాలతో అర్చన గావించారు. దేవాలయం అర్చకులు శ్రీహర్ష, చాణక్య, అనిల్‌ల ఆధ్వర్యంలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలుచేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్‌సభ్యులు నారాయణం శ్రీనివాస్, పద్మశ్రీ, విక్రమార్క చక్రవర్తి, ఆలయపాల నాధికారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గాజువాక, 50వ వార్డు భానోజీ కాలనీలో ఇటీవల మరణించిన సీరపు శివ గిరి భార్య శకుంతలకు చంద్రన్న బీమా కింద మొదటి విడతగా రూ. 5,000లు అందజేశారు. మిగిలిన సొమ్ము రూ. 25,000/-లు త్వరలో బ్యాంకు ఖాతాలోకి జమ చేయగలమని విశాఖ అర్బన్ జిల్లా టిడిపి కార్యదర్శి దొడ్డి రమణ అందజేశారు. శివగిరి మరణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. జననం నుండి మరణం వరకు పేదలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఒక్కొక్క పథకం పెట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో దొడ్డి రమణతో పాటు జి. అబ్బాయి. గ్రామ పెద్దలు, బీమా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు వద్దు-పోరాడి సాధించుకుందాం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా కావాలని కోరుతూ పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం, వేంపాడులో ఆత్మహత్య చేసుకున్న దొడ్డి త్రినాధ్ అనే నిరుద్యోగి సెల్ టవర్ వర్క్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో "ఈ ఆత్మహత్యలు వద్దు-పోరాడి సాధించుకుందాం" అనే నినాదంతో వై.యస్. ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ మెయిన్ గేట్ వద్ద దొడ్డి త్రినాధ్ చిత్రపటానికి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్.యస్.యు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలుగుదేశం, బి.జె.పి.లు హామీ ఇచ్చి అధికారంలో వచ్చి 4 సంవత్సరాలు అయిన ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ విద్యార్ధి విభాగం అధ్యక్షులు బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు, ఎమ్.కళ్యాణ్ విద్యార్ధి నాయకులు సుధీర్, బాబా, అనిల్, జీవన్, క్రాంతికిరణ్, నిషేక్, నవీన్, శ్రీను, లీలాకృష్ణ, బాలాజీ, సతీష్ మరియు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టం సామాజిక మార్పునకు ఉపకరిస్తుంది

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వర రావు




ఆంధ్రవిశ్వవిద్యాలయం : చట్టాలు సామాజిక మార్పుకు ఉపకరిస్తాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ' చట్టం, న్యాయ విద్య, వృత్తి'ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో మార్పులు జరుగుతుంటాయని, వీటికి అనుగుణంగా చట్టంలో మార్పుతు తీసుకురావడం, ఇవి సామాజిక మార్పుకు దోహదపడటం జరుగుతోందని పలు ఉదాహరనలతో వివరించారు. వ్యవసాయ సంర్కరణలు, జమీందారీ విధానం రద్దు దేశంలో పెను మార్పులకు దారితీసాయన్నారు. చట్టం సమాజం కోసం చేయబడినదని, కేవలం కొందరి వ్యక్తులకోసం చేసేది కాదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో సమానత్వం, స్వేచ్ఛకు స్థానం కల్పించారన్నారు. చరిత్రను గమనిస్తే చట్టంలో చోటుచేసుకున్న మార్పులు మనకు దర్శనమిస్తాయన్నారు.

అగ్రరాజ్యంగా నిలుస్తున్న అమెరికాలో వర్ణ వివక్షత దర్శనమిచ్చిందన్నారు. దీనిని రద్దుచేసినా, కేవలం కాగితాలకే పరమితం అయ్యిందని పలు తీర్పులను ఉదహరిస్తూ వివరించారు. ప్రశాంత జీవనం, అర్ధవంతమైన జీవనం ప్రజలకు అందించడం ఎంతో అవసరమన్నారు. అంటరానితనం నిశేధించడం, రిజర్వేషన్ కల్పించడం, అట్రాసిటీ చట్టం చేయడం వంటివి సామాజిక మార్పులకు కారణంగా నిలచాయన్నారు. జీవించే హక్కు, విద్యా హక్కు, మహిళా చట్టాలు, కార్మికుల హక్కులు వంటివి సమాజంలో తీసుకువచ్చిన మార్పులను సూచించారు.

దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పూర్వ చాన్సలర్ ఆచార్య ఏ.లక్ష్మీనాథ్ మాట్లాడుతూ పలువురు చెప్పేదే సత్యంగా నేడు చలామణి అవుతోందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ధర్మమే గెలుస్తుందనే నినాదాన్ని చాటుతుందన్నారు.చట్టం, న్యాయ విద్య పరస్పర ఆధారితాలన్నారు. న్యాయ వృత్తి సవాళ్లు, న్యాయవిద్య ప్రమాణాలు తదితర అంశాలపై ప్రసంగించారు.

ఏయూవీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల జాతీయ స్థాయిలో 10వ స్థానంలో నిలచిందన్నారు. న్యాయ నిపుణులను, న్యాయమూర్తులను, రాజకీయ నేతలను ఏయూ అందించిందన్నారు.

# నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



సాగర్‌నగర్ : కృష్ణ చైతన్యాన్ని వ్యాప్తి చేస్తున్న హరే కృష్ణ ఉద్యమము జగత్ ప్రసిద్ధమైన ఇస్కాన్ బెంగళూరు ఆలయము వారి శాఖగా సాగుతున్నది హరే కృష్ణ మూమెంట్ . భగవద్గీతలో శ్రీ కృష్ణ భగవానుడు అందించిన అమృత సందేశాన్ని విశ్వవ్యాప్తి చేయుట మరియు పూజ్యనీయులైన ఏ.సి .భక్తి వేదాంత శ్రీల ప్రభుపాదులు స్థాపించిన కృష్ణ చైతన్య ఉద్యమ లక్ష్యాలను సఫలీకృతం చేయటము దీని లక్ష్యం. ఆధునిక సంక్షోభిత పరిస్థితులలో ఈ సందేశాలు మానవాళికి చలివేంద్రంలాంటివి. ఈ బోధనల ఆధారంగా హరేకృష్ణ ఉద్యమ భక్తులు స్థానికంగా అనేక కార్యక్రమములు నిర్వహిస్తున్నారు, జనులు ఆధ్యాత్మిక ప్రయోజనం పొందుతున్నారు. ఈ లక్ష్య సాధన కోసం సెప్టెంబర్ 2 మరియు 3వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను విశాఖపట్నంలోని ఎం.వీ.పి.కాలనీలో గల ఆళ్వార్ దాస్ గ్రౌండ్ నందు అత్యంత ఘనముగా నిర్వహించడం జరుగుతుంది. భాద్రపద శుక్ల అష్టమి నాడు శ్రీ కృష్ణ భగవానుని అవతరణయే శ్రీ కృష్ణజన్మాష్టమి, శ్రీ కృష్ణుడు ఆదిపురుషుడు, దేవాధిదేముడు, అయన నుండియే ఇతర అవతారములన్నియు ఆవిర్భవించాయి. శ్రీకృష్ణుడు దేవకీ వసుదేవుల అష్టమ గర్భ సంజాతుడు. అయన చతుర్భుజాలతో శంఖు, చక్రం, గధాయుధములు, పద్మం ధరించి, కౌస్తుభమణితో ప్రకాశిస్తూ, పీతాంబరధారియై, వైఢూర్య నిర్మితమైన మకుటముతో విరాజిల్లుతూ నీలమేఘశ్యాముడై అవతరించారు.

### శ్రీ కృష్ణాష్టమి నాటి ఇతర కార్యక్రమాలు

**1. అభిషేకము:** ఈ పర్వదినములో నిర్వహించే శుభ కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 2 వ తేదీ ఉదయం 6 . నిముషములకు అభిషేకము వైభవముగా నిర్వహించారు. నేత్ర పర్వంగా జరిగిన ఈఅభిషేకాలలో భక్తులు ఆత్మోద్దీపనం కలిగించే కీర్తనలు.

**2. హరినామ జపయజ్ఞము:** ఈ యజ్ఞ నిర్వహణమునకు ఒక ప్రత్యేక మండపము ఏర్పాటు చేయబడినది. సందర్శకులు హరే కృష్ణ మహామంత్రాన్ని 108 సార్లు ఉచ్చరించాలనే సంకల్పంతో మండపములో ప్రవేశించి మండపము లోపల చేసిన ఏర్పాట్లను చూసి ఆనందభరితులైనారు. మండపము లోపల వరుసగా 108 పలకలు క్రింద అమర్చబడిఉంటాయి . భక్తులు ఒక పలక తరువాత మరియొక పలక మీదకు నడుస్తూ 108 సార్లు హరే కృష్ణ మహా మంత్రాన్ని 108 పలకల మీద జపిస్తారు. ఒకే సారి 540 మంది భక్తులు హరి నామ జప యజ్ఞం చేయుటకు వీలుగా విశాలమయిన మండపమును ఏర్పాటు చేయడము జరిగింది. ఈ సంవత్సరము 50 వేలమంది భక్తులు హరినామ జప యజ్ఞం చేయుదురు అని భారీ ఏర్పాట్లు చేయడము జరిగింది..

**3 బాల గోపాలునికి ఊయ్యాల సేవ :** ఈ ఉత్సవంలో భాగముగా బృందావనమ్ నుంచి వచ్చిన లడ్డుగోపాలునికి మృదువైన ఉయ్యాలలో సేవ 3 మహా అభిషేకము రాత్రి 9గంటలకు: శ్రీ కృష్ణ భగవానుడు జన్మిచిన సమయము నందు రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు మహా అభిషేకము నిర్వహించడం జరిగింది .ఈ అభిషేకములో సప్తనదుల నుంచి (గంగ , యమునా, గోదావరి, సరస్వతి ,నర్మదా, సింధు, కావేరి) సేకరించిన జలాలతో, 108 పవిత్ర జల కలశాలతో, పళ్ళ రసాలు, పంచామృతం, పంచగవ్యాలతో మరియు వివిధ పుష్పములతో అంగరంగ వైభవముగా మహా అభిషేకము జరుగును.

**4 సాంస్కృతిక కార్యక్రమములు:** ఈ మహా పండగలో ప్రఖ్యాత కళాకారులు ద్వారం వెంకటకృష్ణ గణేష్ త్యాగరాజ్, ప్రొఫెసర్ కే. సరస్వతి విద్యార్థి లహరి పార్టీ, చైతన్య బ్రదర్స్, హరిత సిస్టర్స్, పారుపల్లి సత్యనారాయణ మూర్తి పార్టీ , డాక్టర్ మండపాక శారదా తదితరులు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు.

**5 దర్శనం:** ఉదయం 9 నుంచి ప్రారంభం. **6 ప్రసాదం:** అందరికి ఉచిత ప్రసాద వితరణ

**ఇతర కార్యక్రమాలు:** ఉట్టి మహోత్సవం , భక్తులకు ఆధ్యాత్మిక ఆటల పోటీలు , ప్రత్యేక హారతి, పూజలు, భగవద్గీత గ్రంథ వితరణ మొదలగునవి. శ్రీ కృష్ణ జన్మాష్టమికి వచ్చిన భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద వితరణ. అందరూ ఆహ్వానితులే.

WANTED
RECEPTIONIST
Age below 33 yrs(Female)
Should have minimum experience with DEGREE (P/F)
Walk-in-Interview
2nd Sep'18 onwards
at the address given below with Bio-data & Photograph
M.V.S. Jewel Park
Ramatalkies Road, Vizag.
Ph: 93915 66555


# విజయభాను

## సంపాదకీయం

### జోనల్ వ్యవస్థతో నవశకం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జోనల్ వ్యవస్థకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయటంతో రాష్ట్రంలో నవశకం ఆరంభమైంది. రాష్ట్ర సాధనోద్యమానికి ఇరుసుగా పనిచేసిన నీళ్లు, నిధులు, నియామకాలనేవి ఒక్కొక్కటిగా సాకారమవుతున్న వేళ, ఉద్యోగాల నియామకాల్లో స్థానికులకు పెద్దపేట వేసే జోనల్ విధానం అమల్లోకి వస్తున్నది. దీంతో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కనున్నాయి. రాష్ట్రావతరణ కాన్నుంచీ ఉద్యోగ నియామకాల్లో స్థానికులకే పెద్దపీట వేయాల న్న కేసీఆర్ ఆకాంక్షకు అనుగుణంగా దీనిపై పెద్ద కసరత్తే జరిగింది. 2017 అక్టోబర్‌లో ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉపసంఘం ఏర్పాటుచేశారు. ఈ ఉపసంఘం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నింటితో విస్తృతంగా చర్చించి, వారి సూచనలు, సలహాలతో మే 24న ముసాయిదాను తయారుచేస్తే, దాన్ని 27న మంత్రిమండలి ఆమోదించింది. ఇక అప్పటినుంచి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం సీఎం కేసీఆర్, ప్రభుత్వం తరఫున ఎంపీలు చేయని ప్రయ త్నం లేదు. ఆ క్రమంలో సీఎం కేసీఆర్ స్వయంగా ప్రధాని మోదీని, ఇతర కేంద్ర మంత్రులను కలిసి జోనల్ వ్యవస్థకు ఆమోదముద్ర వేయాలని విన్నవించారు. ఏదైతేనేమి జోనల్ వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నానికి ఫలితం దక్కింది. ఉద్యోగ నియామకాల్లో కీలకంగా ఉన్న జోనల్ వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయటం హర్షణీయం. తెలంగాణ ముల్కీ నిబంధనలను సుప్రీంకోర్టు సమర్థించిన తర్వాత కూడా పార్లమెంట్ చట్టం ద్వారా వాటిని నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ఇప్పుడున్న పరిస్థితుల్లో సరికొత్త జోనల్ వ్యవస్థను అమలు చేయడం ఒక విజయంగా చెప్పుకోవచ్చు. రాష్ట్రావతరణ ఆరంభం నుంచీ పాలనావ్యవస్థల్లో సమూల మార్పుకోసం, ప్రజల ముంగిట పాలన ను నిలుపటం కోసం ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు చేసింది. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలను పునర్విభజ న చేసింది. గిరిజన తండాలన్నింటినీ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దింది. అలాగే పది జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో 31 జిల్లాలను ఏర్పాటుచేయటం తో పాటు, తగుస్థాయిలో మండలాల సంఖ్యను కూడా పెంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు జవాబుదారీతనాన్నీ, పారదర్శకతను తెచ్చింది. వీటన్నింటికీ తలమానికంగా స్థానికతకు పెద్దపీట వేసే జోనల్ వ్యవస్థ ఏర్పాటు కావటం మొత్తంగా రాష్ట్రానికే కొత్తరూపు తెచ్చినట్లయ్యింది. ఉమ్మడి రాష్ట్రం లో మొత్తం ఆరు జోన్లు ఉంటే, తెలంగాణలో రెం డు జోన్లు మాత్రమే ఉండేవి. రాష్ట్ర విభజన తర్వా త తెలంగాణ రెండు జోన్లుగానే ఉన్నది. దీన్ని ఇప్పుడు ఏడు జోన్లుగా, రెండు బహుళ జోన్లుగా విభజించారు. దీనికి అనుగుణంగానే పాలనా నియామకాలు జరిగి స్థానికులకు ఉద్యోగాల్లో సిం హభాగం దక్కుతుంది. దీనికి అనుగుణంగానే పోలీస్ శాఖలోనూ కొత్త జోన్లు ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం పోలీసు వ్యవస్థలో రెండు జోన్లు నాలుగు రేంజ్‌లున్నాయి. కొత్త జోనల్ వ్యవస్థ కారణంగా మరో మూడు కొత్త రేంజ్‌లు ఉనికిలోకి వస్తాయి. దీంతో ఏడు రేంజ్‌లు ఏర్పడి శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల పనితీరు, సామర్థ్యం పెరుగుతుందనటంలో సందేహం లేదు. సుదీర్ఘ పోరాటం, ఎన్నో ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ పార్టీ అధికారం చేపట్టిన నాటినుంచీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో నూ, పాలనా విధానంలోనూ తనదైన విశిష్టరీతిలో ముందుకుపోతున్నది. ఏదేని ప్రాంత సమగ్రాభివృద్ధి మౌలికంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటుది. అవి నీళ్లు, నిధులు, ఆ నిర్దిష్ట్రప్రాంతాన్ని తమదిగా భావించి ఆ మట్టిపై మమతానురాగాలతో సేవలందించే ప్రజాప్రతినిధు లు, ఉద్యోగులు. ఈ వెలుగులోనే నూతన రాష్ట్రం తెలంగాణలో అభివృద్ధి వికాసాల కోసం ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ సాగుతున్నది. కరువు కాటకాలతో తాగు, సాగునీరుకు కటకటలాడిన తెలంగాణలో కోటి ఎకరాలకు నీరందించే సాగునీటిరంగ ప్రాజెక్టుల నిర్మాణం శరవేగం గా సాగుతున్నది. ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకం విజయవంతంగా పూర్తికావస్తున్నది. మిషన్ కాకతీయతో పల్లెసీమల జీవన వృత్తులకు జవజీవాలు వచ్చా యి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నది. ఈ క్రమంలోనే నిరుద్యోగులు ఇన్నాళ్లూ ఎదుర్కొన్న వివక్షా, అణిచివేతలకు చరమగీతం పాడుతూ జోనల్ విధానం అమల్లోకి వస్తున్నది. దీంతో ఎక్కడి కక్కడ ప్రాంతాల వారీగా ప్రభుత్వ పాలనా విభాగాల్లో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కుతుండటం అతి ముఖ్యమైనది.

## అర్హులందరికీ పైపులైన్లు



అనకాపల్లి : పట్టణంలో అర్హులైనవాళ్లందరికి పైపులైన్లు మంజూరు చేయడం జరుగుతుందని అనకాపల్లి శాసన సభ్యుడు పిలా గోవిందసత్యనారాయణ ప్రకటించారు. స్థానిక జీవీఎంసీ కార్యాలయంలో శనివారం పైపులైన్లకోసం ధరఖాస్తు చేసుకున్నవారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తక్కువ ధరకే ప్రతీ ఒక్కరికి అమృత పధకంలో భాగంగా, పైపులైన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన నామమాత్రపు ఫీజుతో ఈ అవకాశాన్ని జీవీఎంసీ పరిధిలో ప్రజలందరూ వినియోగించుకోవాలని, కోరారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమం పదిరోజులు కొనసాగుతుంధని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బిఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో 'కళాకృతి' సంరంభం

### అంబరాన్ని తాకిన విద్యార్థుల సాంస్కృతిక సంబరం




సాగర్‌నగర్ : విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం విద్యార్థులు సభ్యులగా గల గీతం 'కళాకృతి' వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని బాలయోగి కళాప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తెలుగుతల్లి విగ్రహనికి పూలమాలలు వేసి 'మాతెలుగు తల్లికి మల్లెపూదండ' గీతంలో సాంస్కృతిక అంశాలను ప్రదర్శించారు.యువత జీవితంలో ఎంత ఉన్నత స్థానాలకు ఎదిగినా కన్నతల్లిని, మాతృభుమిని, మాతృభాషను మరవ కూడదని కార్యక్రమాన్ని ప్రారంభించిన గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు శాస్త్రీయ సంగీతం,నృత్యాలతో పాటు మూకాభినయం, బృందగా నాలు, సంగీతానికి అనుగుణంగా ఉత్సవ వేదికపై చిత్రాలను గీయటం వంటి కార్యక్రమంతో అలరిం చారు. మహిళా సమస్యలను ఇతివృత్తంగా తీసుకుని విద్యార్థులు ప్రదర్శించిన లఘునాటిక ఆలోచింప చేసింది. హిప్ హప్ స్టైల్ నృత్యాలు, బాలివుడ్ ఫ్రీ స్టైల్ పేరిట చేసిన నృత్యాలు విద్యార్థులను కేరింతలు కొట్టించాయి. కార్యక్రమానికి గీతం కళాకృతి బృందం సభ్యులు యోగేష్ గరిమెళ్ళ, ఆర్.బోయ్ బెనెడిక్ట్ సంధాన కర్తలుగా వ్యవహరించారు.

కాగా గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు,ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రసాద్, విద్యార్థి వ్యవహరాల డీన్ ప్రొఫెసర్ కె.వీరభద్రం విద్యార్థులను అభినందించారు.



### ఘనంగా సాయిబాబా జన్మదిన వేడుకలు

విశాఖపట్నం వాస్తవ్యులైన ఆరిలోవ సత్యసాయి కమిటీ వారు పుట్టపర్తిలో సత్యసాయి బాబా వారోత్సవాల సందర్భంగా అక్కడకు చేరుకుని అక్కడ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

## కెజిహెచ్‌లో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించే డిజిటల్ పరికరం మెమోగ్రఫీ యూనిట్‌ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కెజిహెచ్ రేడియాలజీ విభాగంలో ప్రారంభించారు. ఆ యూనిట్‌ను పరిశీలిస్తూ దాని పనితీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తర అమెరికాలో స్థిరపడ్డ ఆంధ్ర వైద్య కళాశాల 1966 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో రూ.1.70 కోట్ల విలువైన ఈ డిజిటల్ పరికరాన్ని కెజిహెచ్‌లో ఏర్పాటు చేయడంపై కలెక్టర్ హర్షాన్ని వ్యక్తం చేస్తూ వారికి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో స్త్రీలకు వచ్చే క్యాన్సర్లలో ప్రథమ స్థానం రొమ్ము క్యాన్సర్‌దేనన్నారు. ఇటువంటి రొమ్ము క్యాన్సర్ బారిన పడే నిరుపేద స్త్రీలను ఆదుకొనేందుకు, మరణాల బారి నుండి వారిని తప్పించేందుకు ఈ డిజిటల్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తదుపరి కెజిహెచ్ సూపరింటెండెంట్, ఆంధ్రా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్, పలువురు వైద్య అధికారులతో కలిసి కలెక్టర్ రాజేంద్రప్రసాద్ వార్డు వైరాలజీ విభాగంలో రోగులను సందర్శించారు.

జిల్లాలో జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.

ఈ పర్యటనలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఎ.అర్జున్, ఎఎమ్‌సి ప్రిన్సిపాల్, అన్ని విభాగాల ప్రధాన వైద్యాధికారులు పాల్గొన్నారు.

## తుమ్మపాలకు నిధులు మంజూరు

### అనకాపల్లి ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : అనకాపల్లి తుమ్మపాల వివిరమణ కోపరేటీవ్ సుగర్‌ఫ్యాక్టరీకి ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని అనకాపల్లి శాసన సభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ చెప్పారు. శనివారం తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆయన సందర్శించారు. అనంతరం పాల్గొన్న రైతులను కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పటికే ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో నిధులు మంజూరయ్యాయన్నారు. సోమవారం నాటికి జీవో కూడా, విడుదల అవుతందన్నారు. రానున్న సీజన్‌కు క్రషింగ్ ప్రారంభమవుతుందన్నారు. త్వరలో ఆయిలింగ్ పనులు కూడా, ప్రారంభమవుతాయని చెప్పారు. దశలవారీగా ఆదునీకరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో ఎటువంటి అనుమానం అవసరం లేదన్నారు. కార్మికులు కష్టపడి ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరికీ వేతన బకాయిలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేయాలని, వారు అందరికి వారంలోగా పేమెంట్లు అందేలా చర్యలు తీసుకుంటామని, చెప్పారు. ముందుగా, ఫ్యాక్టరీలో కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, డాక్టర్ నారాయణరావ,స్త్ర పచ్చికూర రాము, కొణతాల శ్రీనివాసరావు, కార్మిక సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నర్సీపట్నం : స్థానిక శ్రీచైతన్య స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో వేడుకలు జరిపించి పండుగ వాతావరణాన్ని తలపించారు. ముందుగా సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణ మూర్తి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు జరిపించి కృష్ణావతారం యొక్క విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీకృష్ణలీలలు, కాళీయమర్ధనం, కోలాటం, ఉట్టికొట్టుట మొదలైనవి చూపరులను ఆకట్టుకున్నాయి.

## కవి సమయం

### 'దళారీల లోకం'

భూమికి శాపమా!
పేదల పాపమా!
దళారీల లోకంలో
రోజు-రోజుకి భూమి రేట్లు
పెంచుకుపోతుంటే;
సామాన్యుడు చెట్టు నీడకై పోతుంటే;
దళారీల ఆట ప్రభుత్వం కట్టించకపోతుంటే ...॥భూమి॥
తన ఒంటిమీద వెంట్రుకలను
తానే లెక్కించనోడు
భూమి రేటును ఎలా లెక్కించగలడు.
రియల్ ఎస్టేట్ అంటూ మీసాలు నుల్పినోడు
లాభాలార్జనతో మానవత్వం మర్చినోడు
తాంభూలమంటూ ఎవడి మేత వాడికేసి
నోర్లు మూయించినోడు
పేదోలపై ఫెనుభారము మోపినోడు... ॥భూమి॥
రాత్రి చూసేకా... ఉదయానికి
జనాభా పెరిగిపోతుంటే;
పుట్టె ప్రతీ మనిషి గూడు కోసం
మూడు మూరలు భూమిని ఆశిస్తుంటే;
పిట్ట గదుల రూపములో ఇల్లు నిర్మించుకుపోతుంటే;
ఆ, అదును-పదును చూసుకొని
లాభార్జన మూలమని
మానవత్వమన్నది మరచి
ఇది పాపం- ఇది పుణ్యం యోచల లేకుండా!
రియల్ ఎస్టేట్‌లు రాజ్యం ఏలుతుంటే; ...॥భూమికి॥

రచయిత
యల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి :సప్తమి సా.5.15; కృత్తిక సా.6.35; ఉ.వ.6.53ల 8.25.

ఆదివారం 02-09 -2018

**మేషం** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యో గులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిథునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం** : మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి. **తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి.


## వై-ఎక్సిస్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు




విశాఖపట్నం: ఐఐటి, జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ పరీక్షలకు ఫౌండేషన్స్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు విశాఖ రామాటాకీస్ దగ్గర ఉన్న వై-ఎక్సిస్ యాజమాన్యం అధ్యాపకులు డైరెక్టర్ కెఆర్‌ఆర్ గాంధీ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, సామాన్య విద్యార్థులకు ఐఐటీలో సీటు సాధించడానికి అవసరమైన శిక్షణను నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ ఇస్తామన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు కె.సూర్యకుమారి, టిఎ రాము, రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

### పవన్‌కల్యాణ్ పుట్టిన రోజున

## పలు సేవా కార్యక్రమాలు




విశాఖపట్నం : జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ జన్మదిన సందర్భంగా భారీగా మెడికల్ క్యాంపు నేడు (ఆదివారం) ఎన్ఎడి కొత్తరోడ్డు దరి నిర్వహిస్తారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన స్టేట్ జాయింట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పోలిశెట్టి సునీతి మాట్లాడుతూ పేద ప్రజల సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబి రాన్ని నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరుగుతుదన్నారు. దీంతో పాటు... మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జనసేన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా అన్న సమారాధన ఏర్పాటు చేశామని ఆమె అన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# వైసీపీ పార్టీలో కొంతమంది చేరిక







సబ్బవరం: జగన్ ప్రజా సంకల్పయాత్రలో చోడవరంలో సబ్బవరం మండలం ఆరిపాక పంచాయితీ నుండి శనివారం టీడీపీ నుండి కొంతమంది కాంగ్రెస్ సానుభూతిపరులు అన్నపురెడ్డి అధీప్‌రాజ్ ఆధ్వర్యంలో జగన్ సమక్షంలో చేరారు.
వారిని సాదరపూర్వకంగా ఆహ్వానించి వైసీపీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.
వైసీపీపార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని వారిని జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. నవరత్న పథకాలు గురించి ప్రజలకు వివరించాలని కోరారు.
రానున్నది రాజన్న రాజ్యమని, పథకాలన్నీ ఖచ్చితంగా అమలు చేస్తుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని కోరారు.
వైసీపీ పార్టీలో చేరిన వారు శరగడము ధనలక్ష్మి (ఎంపీటీసీ), బొడ్డేటి మహలక్ష్మినాయుడు, శరగడము రాము, శరగడము కోటి వీరితో పాటు కొంతమంది కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ విశాఖజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, వనం అచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టైల్స్ వేసినా పందుల దొడ్డిలా

# గొలుగొండ గురుకుల పాఠశాల

నెలల తరబడి జామ్ అయిన మరుగుదొడ్లు
హాస్టల్ వెనుకే బహిరంగ మలవిసర్జన
ఆరు గదులకు అందని వాటర్ సరఫరా
కంపుకొడుతున్న డార్మెటరీ



**డార్మెటరీ వెనకే బహిరంగ మలవిసర్జన చూపుతున్న దృశ్యం**

గొలుగొండ : టైల్స్ వేసి పందుల దొడ్డిలా గొలుగొండ గురుకుల పాఠశాలను తయారు చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజుతో కలిసి సభ్యుల బృందం గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ప్రధానంగా బహిరంగ మలవిసర్జన చేపట్టాలని, అవసరమైన శానిటేషన్‌తో కూడిన మరుగుదొడ్లు కల్పించకపోతే ఏ రోజైనా ఏ అపాయమైనా జరగవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. డార్మటరీలోని 12 గదులకు గాను 11 గదులలో 36 ప్యాన్లు తిరగడం లేదన్నారు. 40 ట్యూబ్‌లైట్లు లేవన్నారు. మరుగుదొడ్లు పూర్తిగా భవనానికి ఒక భాగాన మాత్రమే సక్రమంగా పని చేయకపోవడం వల్ల జామ్ అయి 350 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరుగుదొడ్ల సముదాయం పక్కనే నివసిస్తున్నారన్నారు. చాలా దయనీయం అవమానీయం. నీచస్థితిలో పిల్లలున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గదిలో 82 మంది పిల్లలు ఎలా ఉండగలరన్నారు..? ఆ గదిలో మూడు ప్యాన్లు, 4 లైట్లు లేవన్నారు. ఎస్సీ హాస్టల్స్ ఎత్తివేసి మెర్జింగ్ చేయడం వల్ల పిల్లలకు ప్రభుత్వం ఈ దుస్థితి కల్పించిందని ఆరోపించారు. నెలకు భవన నిర్వహణకు 15వేలు కాకుండా అవసరమైన నిధులు ఇవ్వడానికి మోకాలడ్డుతున్న సాంఘిక సంక్షేమశాఖ రాష్ట్ర అధికారులు కళ్లు తెరవాలన్నారు. పాఠశాలలో కూడా ప్యాన్లు, లైట్లు లేక చిన్నారుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు యాదగిరి దాసు, బెల్లా రాజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంకులు ప్రారంభోత్సవం



విశాఖపట్నం : పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు పోస్టు ఆఫీసులలో భారతీయ తపాల శాఖ ఒక కలికితురాయిలా ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంకులను దేశవ్యాప్తంగా ప్రారంబోత్సవం జరిగిందని, రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖా మాత్యులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక ఎం వి పి కాలని లో గల గాయిత్రి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు రోజుల్లో పోస్టుమేన్ రాకకోసం ప్రజలు ఎదురు చూసేవారని ప్రస్తుత రోజుల్లో ఇండియన్ పోస్టు పేమెంట్స్ బ్యాంకులకు వచ్చిన వారంతా నగదు తీసుకొనుటకు ఈ బ్యాంకులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో శుభ సూచికమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఖమ్మం పాటి హరిబాబు భారతీయ తపాల శాఖ ఇండియన్ పోస్టు పేమెంట్స్ బ్యాంకుని ప్రారంబోత్సవం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు వివరములు మరియు వేలిముద్ర ద్వారా ప్రచురించబడే ఖాతాలు ఎందరో నిరక్షరాశ్యులకు గ్రామీణ ప్రజలకు ఉపయోగ పడటమే కాక పట్టణ వాసులకు కూడా ఎంతో ఉపయోగకరమని వివరించారు. ప్రజలకు ఇంటివద్దకే బ్యాంకు అన్న సౌకర్యం పోస్టుమెన్ ల ద్వారా లభించుట ఎంతో అత్యుత్తమైన సౌకర్యంగా వివరించారు. అనంతరం మంత్రి , ఎం పి, జెడ్ పి చైర్‌పర్సన్ ల ద్వారా క్యూ ఆర్ కార్డులు, ఒక ప్రత్యేక కవరును వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గ శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు పోస్టు మాష్టర్ జనరల్ ఎం.ఎలిషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం వందన సమర్పణ కె.శివ వెంకటేశ్వర్లు చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

## ఎం.పి.హెచ్.ఎ మేడిది కృష్ణ మోహన్




కంచరపాలెం : పరిశరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాద్యమని ఎం .పి.హెచ్ .ఎ మేడిది కృష్ణ మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఐ.టి.ఐ కూడలి వద్ద శనివారం కీటక జనిత వ్యాధుల పై ఐ .టి.ఐ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా వ్యాధికి కారణమైన క్రిమి అతి సూక్ష్మమైందని ఈ వైరస్ ఏడిస్, ఈజిప్టి జాతి దోమల ద్వార రోగగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు సంక్రమిస్తుందన్నారు.ఈ దోమలు సాదారణంగా పగటి పూట కుడతాయని ఈ వ్యాది సోకినవారి వున్నట్లుండి తీవ్రమైన జ్వరం రావటం , తలనొప్పి ముఖ్యంగా నొసటిపై ఎక్కువగా నొప్పి ఉంటుందని అలాగే కీళ్ళ నొప్పులు , ఒంటిపై ఎర్రటి ధధ్దుర్లు రావడం వ్యాది లక్షణలన్నారు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాది బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు . ముఖ్యంగా ఇంటి లోపల బయట నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని అదే విదంగా వాడకం నీటి తొట్టెలను ప్రతి మూడు రోజుల కొకసారి శుభ్ర పరుచుకోవాలని ఇంట్లో తప్ప కుండా దోమల తెరను ఏర్పాటు చేసుకువలని జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా రక్త పరిక్షలు చేసుకోవాలని సూచించారు .ముఖ్యంగా వారానికి రెండు రోజులు డ్రై డే పాటిస్తే దోమల నివారణ సాధ్యమన్నారు . కార్యక్రమంలో బాబీ (ఎం పి హెచ్ ఈ ఓ) , ఓల్డ్ ఐ.టి .ఐ వైస్ ప్రిన్సిపాల్ ఎల్ .గౌరిమని , సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

## బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి




అచ్యుతాపురం: ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులు ప్రబల కుండా ఉంటాయని బ్రాండికన్స భారత భాగస్వామి దొరస్వామి అన్నారు.

శనివారం స్వచ్ఛ బ్రాండిక్స్ కార్యక్రమంలో భాగంగా బ్రాండిక్స్ ప్రధాన ద్వారం నుండి ఏపీఐఐసి కార్యా లయం వరకు రోడ్డుకు ఇరు వైపులా ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను, పిచ్చి మొక్కలను బ్రాండిక్స్ ఆధ్వర్యంలో తొలగించి తరలించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామన్నారు.

**CHANGE OF NAME**

I, CHINNAPALEM PEDDINTI DIWAKARA VAMSI NARAYANA, resident of L.I.G. 4/3, VUDA Qtrs, Pithapuram Colony, Visakhapatnam 530 003, Andhra Pradesh state am also known, called, recognised in the name of C.P.D. VAMSI NARAYANA (or) C.P.D. VAMSHI NARAYANA (or) DIWAKARA VAMSI (or) VAMSHI NARAYANA C.P (or) DIWAKARA VAMSINARAYANA CP (or) C.P.DIWAKARA VAMSI, that all these names belong and refer to one and the same person that is myself only and none other than me and hereinafter I will be known in the name of CHINNAPALEM PEDDINTI DIWAKARA VAMSI NARAYANA vide affidavit dated 29/08/2018 before notary K.S.CHALAM at Visakhapatnam, Andhra Pradesh

# ఛలో ఢిల్లీకి తరలిరావాలి

రోలుగుంట : ఈ నెల 5న కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని సిఐటియు మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వివక్ష చూపుతూ చట్టాలను తుంగలో తొక్కుతున్నాయన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున ఛలో ఢిల్లికి కార్మికులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రజాసంకల్పయాత్రలో జగన్‌ను కలిసిన

## వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా పార్ల మెంటరీ నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షుడు రెయ్యి వెంకటరమణ



కంచరపాలెం : చోడవరం వెంకన్న పాలెం వద్ద వైఎస్ ఆర్ సి.పి అద్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శనివారం ఉదయం నిర్వహించిన ప్రజ సంకల్ప యత్రలో పాల్గున్న వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా పార్ల మెంటరీ నియోజకవర్గం ఎస్సి సెల్ అద్యక్షుడు రెయ్యి వెంకటరమణ ఆయనకు సంగిభావం తెలిపారు . ఇటివలే వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా పార్ల మెంటరీ నియోజకవర్గం ఎస్సి సెల్ అద్యక్షుడిగా నియమించడంపై ఈసందర్భంగా జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నూర్ ప్లే స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

కంచరపాలెం : జివియంసి 40 వ వార్డు పరిది పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు చిన్నారులు శ్రీ కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, గోపిక వేషధారణలో కనువిందు చేశారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో చిన్నారులు ఉత్సాహంతో ఉట్టి కొట్టారు . కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఫరిద్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ షహరత్ బిబి, ఉపాద్యాయులు చిన్నారుల తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**E.P.9/2018 IN O.S.101/2015**

**బిట్వీన్**

**A.P. గ్రామీణ వికాస్ బ్యాంక్, తాళ్ళపాలెం బ్రాంచ్,**
**రిప్రజెంటెడ్ బ్రాంచ్ మేనేజర్క్ష, సబ్బవరం, విశాఖ జిల్లా ...D.HR**
**అండ్**
**బుదమూరు లక్ష్మణరావు ...J.DR**

**టు**
**బుదమూరు లక్ష్మణరావు, S/o. అప్పారావు, హిందూ, వయసు 47 సం॥లు, ఆఫీసు సబ్ ఆర్డినేట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీస్, APEWID కార్పొరేషన్, Dr. చెన్నారెడ్డి బిల్డింగ్, కలెక్టర్ ఆఫీస్ జం॥, విశాఖపట్నం.**

**ఆర్డర్ 21రూల్ 22 నోటీసు**

పై నెంబరు **EP** లో ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసు పంపినను మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **6-9-2018వతేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉ.10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు **E.P** తీర్మానించబడును.

**CH.S.S. రామచంద్రరావు,**
**అడ్వకేట్**
**అనకాపల్లి**

**మహారాజశ్రీ నేషనల్ కన్స్యూమర్స్ డిస్ప్యూట్స్ రెడ్రసల్ కమిషను, న్యూఢిల్లీ వారి కోర్టులో**
**రివిజన్ పిటిషన్ నెం.3464/2017**

సదరు :
**బ్రాంచ్ మేనేజర్, రిలయన్స్ లైఫ్ ఇన్స్యూరెన్స్ లిమిటెడ్, వగైరాలు ...పిటీషన్లు**
**మరియు**
**మొల్లేటి కృష్ణవేణి ...రెస్పాండెంట్**

రెస్పాండెంట్ :
**శ్రీమతి మొల్లేటి కృష్ణవేణి,**
**W/o.ఈశ్వరరావు**
**డో.నెం.2-2-77/A రామాలయం,**
**కొత్తూరు, నరశింగరావుపేట,**
**అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా.**

**నోటీసు**

పై నెంబరు గల రివిజన్ పిటిషన్ యిందలి పిటీషనర్లు, తేది.31-07-2017న స్టేట్ కమిషన్, ఆంధ్రప్రదేశ్ వారు యిచ్చిన FA 44/2017 తీర్పుపై వేసిన పై నెంబరు గల రివిజన్ పిటిషన్‌లో మీరు రెస్పాండెంట్ అయియున్నారు. సదరు పిటీషన్‌లో ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను, మీరు అందుకోని కారణం చేత శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం, మీకు ఈ ప్రచురణ ద్వారా నోటీసు జారీ కాబడినది. కావున మీరు **తేది 05-10-2018 ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై, మీ యొక్క ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పై నెంబరు గల పిటీషన్ మీపరోక్షమందు తీర్మానింతురని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

**ప్రవీణ్ మహజన్ &**
**రుచి మహజన్,**
**న్యాయవాదులు,**
**న్యూఢిల్లీ.**

# ఘనంగా రక్ష జయంతి

యానాం: సీనియర్ మత్స్యకార నాయకుడు మాజీ ఎమ్మెల్యే రక్ష హరిక్రిష్ణా జయంతి వేడుకలను యానంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మెట్టకూరు, రాజీవ్‌గాంధీ బీచ్‌లోని రక్ష విగ్రహాలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం బెజవాడ గార్డెన్స్ అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో జరిగిన రక్ష జయంతి వేడుకలలో 78 కేజీల కేకును కట్‌చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భగా మంత్రి మల్లాడి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషిచేసి ఆ వర్గాలకు మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. ఆయన చేసిన సేవలకు గాను సావిత్రినగర్‌లోని ఫిషింగ్ హార్బర్‌కు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆయన మార్గంలో ప్రతిఒక్కరూ నడిచి సమాజశ్రేయస్సుకు పాటు పడాలన్నారు. ఈ సభలో మత్స్యకార గ్రామాల పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్



పెద్దాపురం: పెద్దాపురం కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె. తర్నకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కోర్టు ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టారు.

అదేవిధంగా పార్కు ఆవరణలో ఉన్న కలుపుమొక్కలు, గడ్డి, చెత్త తొలగించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో తమ వంతు పాత్ర నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి కె. రత్నకుమార్‌తో పాటు సూపరింటెండెంట్ గంటి సుబ్రమణ్యం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రమణ్యం (మణి), జనరల్ సెక్రటరీ బాలు, మహిళ న్యాయవాదులు, సిబ్బంది పూర్ణ, శ్యామల, అనంతలక్ష్మి, లలిత కుమారి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది ఎపిఒ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### కిశోరి వికాసం రెండవ విడత

# కౌమార బాలబాలికలకు అవగహన నిర్వహణ

విశాఖపట్నం: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో కిశోరి వికాసం రెండవ విడత కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం జిల్లా పరిధిలో గల డిగ్రీ కళాశాల ప్రధానాచర్యులు కిశోరి వికాసం కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సెనెట్ హాల్, ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం నందు హెచ్ అరుణ్‌కుమార్ (ఐఎస్) స్పెషల్ కమీషనర్, మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా స్పెషల్ కమీషనర్ మాట్లాడుతూ కిశోరి వికాసం మొదటిదశలో 13 నుండి 18 సంవత్సరాలలోపు బాలికలకు మాత్రమే శిక్షణ ఇవ్వడ జరిగింది. కానీ రెండవ దశలో 13 నుండి 18 సంవత్సరాలలోపు బాల, బాలికలకు శిక్షణ ఇవ్వడ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం పీర్ గ్రూప్ ట్రైనర్స్ ద్వారా బాల, బాలికలకు బాల్య వివాహాల వల్ల అనర్థాల గురించి, బాలల అక్రమరవాణా, జీవన నైపుణ్యత, బాలలపై లైంగికకక వేధింపులు గురించి మరియు చైల్డ్ రైట్స్ మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి. హరిప్రకాష్, డీన్ ఆంధ్రా యూనివర్సిటీ, ఎ.ఇ. రాబర్ట్స్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ, ప్రొఫెసర్ ఆర్.డి. సంపత్ కుమార్, కోఆర్డినేటర్ ఎన్ఎస్ఎస్, ఆంధ్రా యూనివర్సిటీ, ఎ. సత్యనారాయణ జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీమతి టి. నాగమణి, లైజనింగ్ ఆఫీసర్, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది మరియు డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# అన్ని జ్వరాలు డెంగీ జ్వరాలు కావు

## అధిక వసూళ్లకు పాల్పడితే ఆసుపత్రులు సీజ్

### -ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: డెంగీ జ్వరాలంటూ వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే వాసపల్లి గణేష్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన కెజిహెచ్, రాజేంద్ర ప్రసాద్ వార్డులోని డెంగీ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. డెంగీ వ్యాధితో బాధపడుతున్న వారిని పరామర్శించారు. అందోళన చెందవద్దని బరోసా ఇచ్చారు. డెంగీ అనుమానులకు 24×7 వైద్యపరీక్షలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. అన్ని జ్వరాలు డెంగీ జ్వరాలు కావని స్పష్టంచేశారు. అధిక వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే ఆసుపత్రులను సీజ్‌చేస్తామని హెచ్చరించారు. డెంగీ జ్వరంతో బాధపడేవారికి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ శాస్త్రి, బొట్టా పరదేశీయాదవ్, వినయ్, సారిపిల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం చేస్తే సంపూర్ణఆరోగ్యం తథ్యం

యానాం: మానసిక వత్తిడ్లు అనారోగ్య పరిస్థితులను నివారించేందుకు ప్రతిరోజు ధ్యానం చేస్తే సంపూర్ణఆరోగ్యం కలుగుతుందని ముమ్మడి వరం పిరమిడ్ మాస్టర్ ఎస్. వనిత అన్నారు. శనివారం ఉదయం ఎర్రా గార్డెన్స్‌లోని ధ్యానమందిరంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సారధ్యంలో పిరమిడ్ మాస్టర్ టేకుమూడి వెంకటరావు అధ్యక్షతన శ్వాసమీద ధ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ ఎస్. వనిత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవాళి మనుగడకు అనేక అంటురోగాలు ప్రభలుతున్న నేపథ్యంలో వాటి నివారణకు ధ్యానం చేయడమే ఏకైక మార్గం అన్నారు. ప్రతిరోజు ఉదయం కాలకృత్యాలు తీర్చుకున్నవెంటనే శ్వాసమీద దృష్టిపెట్టి ధ్యానం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. వీలుంటే రాత్రి పడుకునే సమయంలోకూడా ఒకగంటసేపు ధ్యానంచేయాలన్నారు. ఇలా ప్రతిరోజు ధ్యానం చేస్తే ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ధ్యానం వలన కలిగే లాభాలు గూర్చి ప్రజలకు వివరిస్తున్నా టైమ్ లేదంటూ తప్పించుకు తిరిగేవారు ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఘటనలు వివరించారు. ఈ సందర్భంగా సుమారు మూడు గంటలపాటు శ్వాసమీద ధ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యానాం పరిసర ప్రాంతాలనుండి వందలాదిమంది తరలివచ్చి పాల్గొన్నారు.

# హార్బర్ పనులు పరిశీలన

యానాం: సావిత్రినగర్‌లో రూ. 23 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులను పుదుచ్చేరి మత్స్యశాఖ ంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిశీలించారు. శనివారం ఉదయం హార్బర్ ప్రదేశంలో ఇప్పటివరకు పూర్తి అయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. మరో రూ. 20 కోట్లతో రెండవ ఫేస్‌లో జరగనున్న పనులకు కేంద్రమత్స్యశాఖ అధికారులు శంకుస్థాపనచేసేందుకు ఏర్పాట్లు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ హార్బర్ నిర్మాణ పనులు పూర్తి అయితే ఎగుమతులు, దిగుమతులు జరొందుకుంటాయన్నారు. తద్వారా కార్మికులకు ఉపాధికల్గే అవకాశం కల్గుతుందన్నారు. కాకినాడ పోర్టుకు వచ్చే విధంగానే ఇక్కడ కూడా ఎగుమతులు, దిగుమతులు జరగనున్నాయన్నారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను త్వరతగతిని పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఎడి దడాల గొంతయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా దుకాణాలలో తనిఖీలు

తాళ్లరేవు: ఆక్వా కల్చర్‌లో యాంటిబాయోటిక్స్ వాడకాలపై నిషేధాజ్ఞలు ఉన్న నేపద్యంలో మత్స్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్లరేవు, సీతారాం పురం, కోరంగి, పటవల, సుంకరపాలెం, గ్రామాలోని ఆక్వాదుకాణాలలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వి.ఎస్. జ్యోతి, ఫిషర్‌మేన్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కరుణాకర్‌రావు, తనిఖీలు నిర్వహించి అనుమానస్పదంగా ఉన్న 9 ప్రోడక్ట్‌ల శాంపిల్స్ సేకరించారు. ఆయా ప్రాడక్ట్స్‌లో యాంటీ బయోటిక్స్ నిర్ధారణకు లేబరిటరీకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. యాంటిబయోటిక్స్‌ను విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# యూనిఫారాలు పంపిణి

భీమునిపట్నం: తగరపువలస డివిజన్ సంతపేట అంగన్వాడి కేంద్రంలో విలీనం అయిన మూడు అంగన్వాడి కేంద్రంలో చదువుచున్న నర్సరీ విద్యార్డులకు యూనిఫారాలు 75, ఎల్ కె జి విద్యార్డులకు యూనిఫారాలు 50, యు.కే.జి. విద్యార్డులకు యూనిఫారాలు 50 మొత్తం 175 యూనిఫారాలు భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్ అందజేసారు. ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్. సి.డి.పి.ఓ.క్రిష్ణవేణి, తగరపువలస డివిజన్ అద్యక్షులు కొప్పల.రమేష్, రవ్వ.వెంకటరావు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో కోనపాపేట నుండి నాగులపల్లి మీదగా పిఠాపురం వెళ్తున్న ఆదర్శ విద్యాలయాల స్కూల్ బస్ శనివారం ఉదయం నాగుల పల్లి గ్రామం దాటిన తరువాత నాగం పాకల వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది అదే సమయంలో అటుగా వస్తున్న నారాయణ విద్యాసంస్థల స్కూల్ బస్ డ్రైవర్ ప్రమాదాన్ని గమనించి విద్యార్థులు డ్రైవర్ ప్రమాదానికి గురైన బస్సులోని విద్యార్థులను రక్షించారు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు రామరాజు పురానికి చెందిన అవినాష్ 4వ తరగతి జగదీష్ 4వ తరగతి రమణక్కపేట గ్రామానికి చెందిన విజయ్ కుమార్ మూడో తరగతి ఈ ముగ్గురిని చికిత్స నిమిత్తం పిఠాపురం తల్లి పిల్ల హాస్పిటల్‌కు తరలించారు ప్రమాదానికి కారణం డ్రైవర్ సత్య నారాయణ నిర్లక్ష్యం స్థానికులు మరియు ఆదర్శ విద్యాలయాలు బి సతీష్ తెలిపారు ఈ బస్సులో సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నారు మినీ వ్యాను లాంటి ఈ బస్సులో స్కూల్ యాజమాన్యం అధికంగా విద్యార్థులను ఎక్కిస్తున్నారు. కాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో యాజమాన్యం ఆటలాడుకుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుని జయంతి ఉత్సవాలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల. చంద్రసేనా గుప్త 100 సంవత్సరముల జయంతిని పురస్కరించుకొని శనివారము వాసవి క్లబ్ సభ్యులు స్దానిక శాంతి వర్దన మధర్ థెరీస్సా వికాలాంగుల పాఠశాల నందు విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ రాజేష్, కోశాధికారి శ్రీనివాస్, గ్రంధి.వెంకట రమణ, నేతి.బాబి మరియు వనిత క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ నేతి.మమత, సెక్రటరీ రాధ, కోశాధికారి వరలక్ష్మి, కుమారి, పార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ మరియ వనితా క్లబ్‌ల యొక్క సేవలను గ్రామంలోని పలువురు అభినందించారు.

# సస్యరక్షణతో పంటలు ఆరోగ్యవంతం

### ఎడిఎ బాబూరావు



రావులపాలెం: సమగ్ర సస్యరక్షణ పద్దతులను అవలంభించుట వల్ల పంటలు ఆరోగ్యవంతంగా పండుతాయని ఎడిఎ బాబూరావు అన్నారు. శనివారం రావులపాడు ఆత్మ సౌజన్యంతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆత్మ చైర్మన్ జక్కంపూడి వెంకట స్వామి అధ్యక్షతన పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడిఎ బాబూరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు సమగ్ర సస్యరక్షణ పద్దతులను అవలంభించాలని, పంటకు ఉపయోగపడే మిత్ర పురుగులను సంరక్షించడంతో శత్రు పురుగులను మిత్ర పురుగులు నాశనం చేస్తాయని తెలిపారు. వ్యవసాయాధికారి బి. మీన మాట్లాడుతూ వరిలో వచ్చే మూగుడు తెగులు, కాండందొలుచు పురుగులపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, మోతాదుకు మించి రసాయనిక ఎరువులను, పురుగు మందులను వాడరాదని తెలిపారు. అనంతరం రైతులకు పొలంబడి కిట్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెక్కంటి వెంకన్న, పెచ్చెట్టి చిన్నారావు, కె. పెద్దింట్లమ్మ, కాంద్రేగుల ముత్యాలరావు, పమ్మి శ్రీనివాస్, ఎమ్‌పిటిసి మట్టా బాబ్జి, సిఆర్‌పిఎస్. పి. శోభన్‌బాబు, వెంకటరమణ, ఎమ్. నాగేశ్వరరావు, డి. దుర్గా భవాని, ఎమ్‌పిఈఓ డి. నాగ గోవిందు, రైతులు పాల్నొన్నారు.

### అత్యాధునిక వసతులతో

# పోలీస్ కార్యాలయాలు

### - హెూంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప



కాకినాడ: రాష్ట్రంలోని పోలీస్ కార్యాలయాలన్నిటికీ అత్యాధునిక వసతులతో ఆధునీకరిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, హెూంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం ఉదయం స్థానిక పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో నిర్వహించిన వనం - మనం కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తోట నరశింహం ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం పేరేడ్ గ్రౌండ్స్ సమీపంలో నూతనంగా నిర్మించిన 20 పడకల మెన్స్ డార్మిటరీని, నూతనంగా ఆధునీకరించిన వాలీబాల్ కోర్టును అతిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ నూతన సాంకేతిక, వసతులతో పోలీస్ శాఖ ప్రజలతో మైత్రీపూర్వకంగా మమేకమై మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన పోలీస్ అధికారులు, సిబ్బందిని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విశాల్‌గున్ని, పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు, అడిషనల్ ఎస్‌పిలు ఎస్‌పి శ్రీధరరావు, కె. చక్రవర్తి, వి.ఎస్. ప్రభాకరరావు, స్పెషల్ బ్రాంచి డిఎస్‌పిలు ఆర్. విజయభాస్కరరెడ్డి, ఎస్. మురళీమోహన్, కాకినాడ డిఎస్‌పి రవివర్మ, ట్రాఫిక్ డిఎస్‌పి కె.వి. సత్యనారాయణ, డిఎస్‌పిలు వి. రామారావు, డిఎస్‌పి ఆర్.వి. అప్పారావు, పి. సోమశేఖర్, ఎ. పల్లపురాజు, కార్పొరేటర్ బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# కార్మిక ద్రోహిని తొలగించండి జాబు రావాలంటే బాబు పోవాలి

పెద్దాపురం: 95 సంవత్సరాల క్రితం స్థాపించి, బ్రిటీష్ పాలకులతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని, కావున కార్మిక ద్రోహులను, బ్రిటీష్‌వారిని తరిమినట్లు వీరిని కూడా తమ పదవులనుండి తొలగించడానికి కంకణబద్దులు కావాలని ఎఐటియు రాష్ట్ర, డిప్యూటీ, జనరల్ సెక్రటరీ రావులపల్లి రవీంద్ర అన్నారు. శనివారం ఉదయం స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పెద్దాపురం ఎఐటియుసి తాపీ వర్కర్లు, జట్టు వర్కర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎఐటియుసి ప్రచార జాత బస్సు యాత్ర సందర్భంగా జరిగిన సభలో రవీంద్ర ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు కంటితుడుపుగా ఉన్నాయన్నారు.

దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉన్నారని వారికి ప్రభుత్వ పథకాలు అమలుచేయడంలేదన్నారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందన్నారు.

ఈ సమావేశంలో పడాల రమణ, భవన నిర్మాణసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కిర్లక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు, ఉప్పలపాటి చంద్రదాసు, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ తోకల ప్రసాద్ ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంటకోట సత్తిబాబు పెద్దాపురం ఎఐటియుల అధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ్ బాబు జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: శనివారం భీమిలి గంటా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు జన్మదినము ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరు అయ్యారు విజయబాబు కేక్ కట్ చేసారు. మంత్రి గంటా శ్రీనివాసరావు విజయ బాబుకు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. అనంతరం విజయబాబు నాయుకులకు కార్య కర్తలకు స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్, భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు, జెడ్పీటీసీ అప్పారావు, జిల్లా పశు గణాబివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు , గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర నాయుడు, కోరాడ రాజబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు తగరపు వలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు జహనారా, మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ రు, ఏఎంసీ డైరెక్టర్ శీరపు రమణ, పి.యోగి, గిడుతూరి శ్రీనివాసరావు , కనకల అప్పలనాయుడు, అప్పికొండ అప్పలనాయుడు, కోంద్రు శేఖర్, కె.ఎస్.ఎమ్ సుధాకర్, రవ్వ.వెంకటరావు, చిలకా నరిసింగరావు, కొప్పల .కృష్ణ, మత్స్యకారులు మత్స్యకార నాయకులు, మహిళలు, అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పూడిమడకలో ఘనంగా పవన్ పుట్టిన రోజు వేడుకలు



అచ్యుతాపురం: మత్స్యకార గ్రామమైన పూడిమడకలో జనసేన పార్టీ అధినేత వవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ముందుగా ఘనంగా నిర్వహించారు. పూడిమడక జనసేన పార్టీ నాయకులు ఎరిపల్లి కిరణ్‌టీం ఆధ్వర్యంలో పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కేక్‌కట్‌చేసి అనంతరం 10వ తరగతి విద్యార్థులు 100 మందికి డిక్షనరీలు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

# సర్వాంగ సుందరంగా స్వతంత్రనగర్ పార్కు అభివృద్ధి

**- 3.55 ఎకరాలతో తొలిదశ పార్కు అభివృద్ధి - రూ.3.78 కోట్లతో సుందరీకరణ ఖర్చు**
**- డిశంబరు నెలాఖరునాటికి పనులు పూర్తి - వాలీబాల్, బాడ్మింటన్ కోర్టులు, నడకదారులు, జాగింగ్ ట్రాక్**
**- రాష్ట్ర మానవవనరులశాఖామాత్యులు గంటాశ్రీనివాసరావు**



విశాఖపట్నం : మధురవాడ 5వ వార్డుకు చెందిన స్వతంత్రనగర్‌లో రూ.3.78 కోట్లతో సర్వాంగ సుందరంగా, అన్ని మౌళిక సదుపాయాలతో పార్కును రూపొందించ నున్నట్లు రాష్ట్ర మానవ వనరుల శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకటవ జోన్ 5వ వార్డులోని స్వతంత్రనగర్‌లో పార్కు ఏర్పాటుకు శనివారం ఆయన శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనందానికి, ఆహ్లాదంగా, వ్యాహ్యాళికి పార్కులు దోహదపడ తాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి చిహ్నంగా పార్కులు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం మధురవాడలో ఒక మంచి పార్కు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఆనందం, ఆహ్లాదం పంచడానికి దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు సత్వరం పార్కు ద్వార సేవలందించడానికి, పార్కు పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. డిశంబరు నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ 1/33 వంతు వ్యయం భరించి ప్రతిపాదనలు సమర్పించిన వారికి, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లకు పార్కులు ఏర్పాటు చేసుకోడానికి ఆమోదిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం స్వతంత్రనగర్‌లో నిర్మిస్తున్న పార్కు, నగరం తరహాలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎండాడ పార్కు ఏర్పాటు చేయడం ఎంతగానో ఉపకరిస్తోందని, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆంఫీ థియేటర్, వాటర్‌బాడీ, యోగా కోర్ట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, వాలీబాల్, బాడ్మింటన్ కోర్టులు, వాకింగ్ మరియు జాగింగ్ ట్రాక్‌లతో అన్ని హంగులతో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తొలుత మంత్రివర్యులకు పార్కు ప్లాన్ గురించి కమిషనర్ హరినారాయణన్ వివరించారు. అనంతరం భీమిలి నియోజక వర్గం యస్.హెచ్.జి లకు చెక్కును అందజేశారు.

జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు స్వాగతం పలికారు. యస్.ఇ పల్లంరాజు, ఇ.ఇలు మెహర్‌బాబ, ఉదయ్‌కుమార్, ఏడిహెచ్ దామోదర్, ఏ.యం.ఓ.హెచ్ యస్.జయరాం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్‌బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమర్ వర్గీయుల బరితెగింపు

- అంతు చూస్తామంటూ ప్రత్యక్షంగా, ఫోన్‌ల ద్వారా బెదిరింపులు
- నిజాలు రాసిన మీడియాపై దాడులా!?
- పోలీసులనాశ్రయించిన పత్రికా ప్రతినిధులు
- మీడియాకు అండగా ప్రజాసంఘాలు



అమర్ ప్రోద్బలంతో విలేఖరులపై దాడులకు పాల్పడిన దంతులూరి శ్రీధర్ రాజు, లగిశెట్టి గణేష్

అనకాపల్లి : స్థానిక వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, ఆయన వర్గీయుల అహంకారపూరితమైన దాడులు ఎక్కువవుతున్నాయి. అమర్ నాథ్ పట్లగాని, ఆయన వర్గంపట్ల గాని ఎవరైనా ఎదిరించి మాట్లాడితే వారిపై సామూహిక దాడులు జరిపి అటు పార్టీలోనూ, ఇటు కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన, వాస్తవాలను నిర్భయంగా పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేసిన మీడియా ప్రతినిధులపై దాడులు చేసేందుకూ వెనుకాడడం లేదు. జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా అనకాపల్లి పర్యటనలో చోటు చేసుకున్న పలు అంశాలను మీడియా దృష్టికి రావడంతో ఆ విషయాలను మీడియాలో ప్రచురించారు. ఇందుకు ఆగ్రహం చెందిన అమర్‌నాథ్ వర్గీయులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ దాడులకు దిగుతున్నారు.

అధినేత జగన్మోహన్ రెడ్డి స్థానికంగా ఉన్నపుడే ఇటువంటి దాడులకు యత్నిస్తున్న నాయకులు మున్ముందు ప్రజా జీవితంలో ప్రజలకు ఏ విధంగా సమర్థవంతమైన, శాంతియుతమైన పాలన అందిస్తారోనని పలువురు ప్రజలు పెదవి విరుస్తున్నారు. గుడివాడ అమర్‌నాథ్‌లో నీతివంతమైన రాజకీయాలు చేయడంలో నానాటికీ దిగజారిపోతున్నారు. ఉన్న మాట అన్న వెంటనే ఉలిక్కి పడిపోయి అన్న వాళ్లని హతమార్చే స్థాయిలో రెచ్చిపోతున్నారు. ఆఖరకు విలేకరులను కూడా వదలడం లేదు. అమర్ నాయకత్వ లోపాల గురించి విజయభాను పత్రిక వార్తలు రాస్తే ఆ కక్షతో అనకాపల్లి విజయభాను విలేకరి సురేష్‌పై అమర్ అనుచరులు దాడికి యత్నించారు. ఫోన్ల ద్వారా బెదిరింపు కాల్స్ చేస్తున్నారు. మరోసారి వార్తలు వ్యతిరేకంగా రాస్తే చంపేస్తామని అతని అనుచరులు దంతులూరి శ్రీధర్ రాజు, లగిశెట్టి గణేష్ తదితరులు బెదిరింపులకు దిగారు. అయితే ఇదంతా జగన్ బస చేసిన చోటే జరగడం గమనార్హం.

కాగా, అమర్‌నాథ్ బయటకు రాకుండా తన అనుచరులతో బెదిరింపులకు దిగాడనేది కార్యకర్తలు అంటున్న మాట. ఈ క్రమంలో అమర్ పై పోలీసలకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు చేరవేస్తున్న పత్రికా ప్రతినిధులపై దాడులకు పాల్పడడమేంటని పలు ప్రజా సంఘాల నాయకులు అమర్ దాడిని ఖండిస్తున్నారు. మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం అమర్‌నాథ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా పలువురు మీడియా వ్యక్తులపై దాడులు చేయించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు.

ఈ విషయంపై అధినేతతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులు, పార్టీ పెద్దలు అమర్‌నాథ్ చేయిస్తున్న ఈ దాడులకు వత్తాసు పలుకుతారో? లేదా ఖండిస్తారోననేది వైకాపా దిగువ స్థాయి కార్యకర్తల ప్రశ్న. పోలీసులు రాజకీయానికి దాసోహం అవుతారో లేక న్యాయ పరంగా విలేకరి పక్కన నిలబడతారో వేచి చూడాల్సిందే..




**అరకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అమలాపురం, రాజమండ్రి పార్లమెంట్ పరిధి లోగల అసెంబ్లీ నియోజక వర్గాల పోలింగ్ బూత్ మేనేజర్ల సమావేశంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మరియు వైఎస్ వివేకానంద రెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొన్న విశాఖ నగర వైకాపా అధ్యక్షుడు డా. విజయ ప్రసాద్ మళ్ళ, మాజీ ఎంఎల్ఎ విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.**

# 'బంగారు' భారత్

## బాక్సింగ్, బ్రిడ్జ్‌లో స్వర్ణం
## ఆసియా క్రీడల్లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన
## స్వర్ణాలు 15, రజతాలు 23, కాంస్యాలు 29



జకర్తా: ఇండోనేషియా వేదికగా జరుగుతోన్న 18వ ఆసియా క్రీడల్లో భారత్ అదరగొడుతోంది. శనివారం వరుసగా రెండు స్వర్ణాలతో భారత్ దూసుకుపోతోంది. ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన ఇదే కావడం విశేషం. గతంలో ఎన్నడూ సాధించని స్థాయిలో భారత్ పతకాలు సాధించింది. మరో ఆశ్చర్యకరమైన విశేషం ఏమిటంటే.. ప్రస్తుతం ఇండోనేషియాలో జరుగుతోన్న ఆసియా క్రీడల్లో భారత్ ఇప్పటి వరకు 15 స్వర్ణాలు సాధించింది. 1951లో మాత్రమే భారత్ 15 స్వర్ణాలు సాధించింది. ఆ తర్వాత ఇప్పుడు ఆ రికార్డును సమం చేసింది. మరోవైపు ఇప్పటి వరకూ మొత్తం సాధించిన పతకాల సంఖ్య(67)ను చూస్తే ఆసియా క్రీడల్లో భారత్‌కిదే అత్యుత్తమ ప్రదర్శన.

శనివారం మొదట పురుషుల బాక్సింగ్‌లో 49 కేజీల విభాగంలో భారత్ తొలి స్వర్ణం అందుకుంది.

**అమిత్ 'బంగారు' పంచ్**

ఇండోనేషియా వేదికగా జరుగుతోన్న 18వ ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలో మరో స్వర్ణం వచ్చి చేరింది. పురుషుల బాక్సింగ్ 49 కేజీల లైట్ ఫ్లై విభాగం ఫైనల్‌లో భారత్‌కు చెందిన అమిత్ పంఘాల్ విజేతగా నిలిచి స్వర్ణం పతకం సాధించాడు. ఫైనల్లో అమిత్ 3-2 తేడాతో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన హసన్‌బోయ్ దుస్మతోమ్‌పై విజయం సాధించాడు. ఈ ఏషియాడ్‌లో ఫైనల్ చేరిన ఏకైక భారత బాక్సర్ అమితే.

2016 రియో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత దుస్మతోమ్‌పై విజయం సాధించడంతో అమిత్‌పై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. హరియాణాకు చెందిన అమిత్ ఈ ఏడాది గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్‌లో రజతం సాధించాడు. ఆ ఆసియా క్రీడల్లో భారత్‌కు ఇది 14వ స్వర్ణం. ఇప్పటి వరకు భారత్ ఖాతాలో 66 పతకాలు వచ్చి చేరాయి. ఇందులో 14 స్వర్ణాలు, 23 రజతాలు, 29 కాంస్యాలు ఉన్నాయి.

## స్క్వాష్‌లో రజతమే..
### మహిళల టీమ్ ఫైనల్లో హాంకాంగ్ చేతిలో ఓటమి

జకర్తా: ఆసియా క్రీడల్లో మరో బంగారు పతకాన్ని దక్కించుకోవాలన్న భారత్‌కు నిరాశ ఎదురైంది. స్క్వాష్ మహిళల టీమ్ విభాగంలో ఫైనల్ చేరిన భారత్ స్వర్ణం గెలుస్తుందేమోనని అభిమానులు ఆశించారు. కానీ, హాంకాంగ్‌తో జరిగిన ఫైనల్లో 2-0తో ఓడిపోయిన భారత్ రజతంతో సరిపెట్టుకుంది.


తొలి సింగిల్స్‌లో సునన్య కురువిల్ల ఓటమితో భారత్ 0-1తో వెనుకబడింది. ఆ తర్వాత రెండో సింగిల్స్‌లో జోష్న చిన్నప్ప కూడా ఓడిపోవడంతో హాంకాంగ్ 2-0తో విజయం సాధించి స్వర్ణం ఎగరేసుకుపోయింది. దీంతో స్క్వాష్ మహిళల విభాగంలో భారత్ రజతంతోనే సరిపెట్టుకోవల్సి వచ్చింది. ఇప్పటి వరకు భారత్ 18వ ఆసియా క్రీడల్లో 68 పతకాలను తన ఖాతాలో వేసుకుంది. ఇందులో స్వర్ణాలు 15, రజతాలు 24, కాంస్యాలు 29 ఉన్నాయి. ఆసియా క్రీడల చరిత్రలో భారత్ ఇన్ని పతకాలు గెలవడం ఇదే తొలిసారి. 2010లో అత్యధికంగా భారత్ 65 పతకాలు గెలిచింది.


చదవండి
చదివించండి
**విజయభాను**



**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**














VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com




వరదలతో విలవిలలాడుతున్న కేరళ వరద బాధితుల సహాయార్థం రూ 10,00,000/- చెక్కును విశాఖ కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు అందజేస్తున్న సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ



ఢిల్లీకి జెట్ ఎయిర్ వేస్‌ను ప్రారంభించిన విశాఖ పార్లమెంటు సభ్యుడు కంభంపాటి హరిబాబు. ఈ విమానం విశాఖపట్నంలో ఉదయం 10.25కు బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు ఢిల్లీకి చేరుకుంటుందని సిబ్బంది తెలిపారు.

# చోడవరం షుగర్ ఫ్యాక్టరీని లాభాల బాట నడిపిస్తా









( మొదటి పేజీ తరువాయి )

తోటకూరపాలెంలో గ్రానైట్ అక్రమ వ్యాపారం చేస్తోందన్నారు. కోమల్లిపూడి, తురకలపూడి, వీరవల్లి తదితర గ్రామాల్లో నీరుచెట్టు పథకాల్లో అక్రమానికి పాల్పడుతున్నారన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ పక్కా గృహాల నిర్మాణంలో ఎంతో అభివృద్ధిచేసిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వేళ్లల్లో లెక్కించే విధంగా మంజూరు చేస్తోందన్నారు. ఇప్పటి వరకు తెలుగుదేశం ప్రభుత్వం విద్యను నీరుగారుస్తూ వస్తోందని విమర్శించారు. అందుకే విద్యా శాఖలో వివిధ మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ఫీజులు తగ్గిస్తాం.. ప్రభుత్వం వచ్చాక స్కూల్, కాలేజీ ఫీజులు తగ్గిస్తానని హామీ ఇస్తున్నా. ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ ఇంగ్లీష్ మీడియం చేస్తాం. అన్ని ప్రభుత్వ పాఠశాలలను తెరిపిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేశారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు ఫీజులు అడ్డగోలుగా పెంచేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇటీవల జ్వరాలతో 200 మంది మృతి చెందారు. ఆరోగ్య పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. మంత్రి యనమల పంటినొప్పి వస్తే సింగపూర్ వెళ్తారు. అదే పేదవాడు వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్తే ఆరోగ్యశ్రీ కట్ చేస్తారు. విజయవాడలో ఇద్దరు బాలింతలకు ఒకే మంచడం ఉండటంతో ఒకరు కిందపడి మృతి చెందారు. ఈ ఘటనతో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తోంది. ఇలా సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్రం వైపు ఒకసారి చూడండి. నాలుగున్నరేళ్లు అయింది. మరో ఆరునెలల్లో ఎన్నికలు వస్తాయి. గుండెల మీద చేయివేసుకొని ఎలాంటినాయకుడు కావాలో ఆలోచించమని కోరుతున్నా. అబద్దాలు చెప్పే నాయకులు కావాలా అని అడుగుతున్నా(వద్దు వద్దు ప్రజల నుంచి), మోసాలు చేసే వారు కావాలా? మీ మనస్సాక్షి చెప్పినట్లు ఓటేయండి అని వైఎస్ జగన్ కోరారు.

**త్రినాథ్ ఆత్మహత్యకు సీఎం కారణం కాదా?**

ప్రత్యేక హోదా కోసం ఆత్మహత్య చేసుకున్న త్రినాథ్ మృతికి సీఎం చంద్రబాబు కారణం కాదా అని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించారు. 251వ రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చోడవరం బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రత్యేక హోదా కోసం 2015లో చిత్తూరు జిల్లాలో తొలి బలవన్మరణం జరిగినపుడే సీఎం చంద్రబాబు మేల్కొని ఉంటే ఇలా జరిగేదా? అప్పుడే చంద్రబాబు ఎన్డీఏ ప్రభుత్వం నుంచి వైదొలుగుంటే ప్రత్యేక హోదా రాకపోయేదా? అని ప్రశ్నించారు. ఈ సభలో జగన్ ఇంకా ఏమన్నారంటే..

**సర్వం మాయం..**

పాదయాత్ర చేస్తుంటే ఇక్కడి ప్రజలు నాదగ్గరికి వచ్చి మా జిల్లాలో 15 నియోజకవర్గాలున్నాయన్నా.. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడి గారికి ఈ చోడవరం నియోజకవర్గంతో సహా 15కు 12 నియోజకవర్గాలు ఇచ్చాం. అవి చాలవని, మరో ఇద్దరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనేశారు. 14 మంది ఎమ్మెల్యేలు పక్కనే పెట్టుకున్నారు. అయినా మాకు చేసిందేమిటన్నా? అని అడుగుతున్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో ఇక్కడి నాయకులు దేన్ని కూడా వదిలిపెట్టకుండా సర్వం దోచేస్తున్నారన్నా అని చెబుతున్నారు. బుచ్చయ్య మండలంలోని తాళ్లపుడి, పెదమదీనాలో ప్రభుత్వ భూములను వదిలిపెట్టలేదు. శెట్టిదొరపాలెంలో దళితుల భూములు కూడా వదిలిపెట్టలేదు. రోలుగుండ మండలంలో జేసీ అగ్రహారంలో 412 ఎకరాలను స్వాహా చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే యత్నిస్తున్నారు. ఇసుకను ఫ్రీగా ఇస్తామని చంద్రబాబు చెబుతున్నారు. కానీ 2 యూనిట్ల ఇసుక రూ.16 వేలకు అమ్ముతున్నారన్నా అని నాతో ఆవేదన వ్యక్తం చేశారు.

తోటకూరపాలంలో గ్రానైట్ వదిలిపెట్టడంలేదు. అనుమతులకు మించి మైనింగ్ చేస్తుంటే లంచాలు తీసుకుని ఎమ్మెల్యే పబ్బం గడుపుతున్నాడు. నీరుచెట్టు కింద పనులు చేయకపోయినా చేసినట్లు 36 కోట్లు దోచెశారని ఇక్కడి ప్రజలకు నాతో అన్నారు. పోలియోతో బాధపడుతున్న ఆళ్ల ఆశకు పెన్షన్ కావాలంటే కోర్టుకు వెళ్లామని ఆమె కుటుంబసభ్యులు బాధపడ్డారు. పెద్దకూడు సోమనాయుడు ప్రమాదంలో రెండు చేతులు, రెండుకాళ్లు పోయినా.. ఎంపీడీవో కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరిస్తే పెన్షన్ ఇచ్చారన్నా అని నాతో చెబుతూ ఆవేదన వ్యక్తం చేశాడు.

**చెరకు రైతులను ఆదుకుంటాం..**

చోడవరం ఫ్యాక్టరీపై దాదాపు 20వేల మంది రైతులు ఆధారపడ్డారు. గతంలో ఇదే చంద్రబాబు పాలనలో ఈ ఫ్యాక్టరీ 45 కోట్ల నష్టాల్లోకి వెళ్లింది. ఆయన కోఆపరేటివ్ ఫ్యాక్టరీలను బతకనివ్వడు. తెలిసిన వారికి వాటిని శనక్కాయపుట్నాల్లా అంటగడుతాడు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఫ్యాక్టరీలకు పునర్వైభవం తీసుకొచ్చారు. సబ్సిడీ కూడా ఇచ్చారు. 45 కోట్ల నష్టాల్లో ఉన్న ఫ్యాక్టరీని లాభాల్లోకి తీసుకొచ్చారు. మళ్లీ బాబు సీఎం అయ్యాడు. ఆ ఫ్యాక్టరీ 100 కోట్ల నష్టాల్లోకి వెళ్లింది. మనందరి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగన్ అనే నేను మీ అందరికి విశాఖ జిల్లాలో ఉన్న అన్ని ఫ్యాక్టరీలను తెరిపిస్తానని హామీ ఇస్తున్నాను. 100 కోట్ల నష్టాల్లో ఉన్న చోడవరం ఫ్యాక్టరీకి పూర్వవైభవం తీసుకొస్తామని తెలుపుతున్నాను.

**రైతులకు గిట్టుబాటు ధర..**

గిట్టుబాటు ధర లేక, అప్పులు భరించలేక వ్యవసాయం మానేసే పరిస్థితి ఉందన్నా అని ఇక్కడి ప్రజలు నాతో ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లం ఉత్పత్తి తగ్గిపోయింది. రైతులకు బెల్లం క్వింటాకు రూ. 2500 కూడా రావడం లేదు. అదే బెల్లం హెరిటేజ్‌లో కేజీ రూ.84కు అమ్ముతున్నారు. నర్సీపట్నం-భీమిలి రోడ్డు విస్తరణను పట్టించుకునే నాథుడే లేరు. నాలుగున్నరేళ్ల చంద్రబాబు పరిపాలన చూశాం. రైతన్న పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. రైతుల నుంచి ఉల్లి కేజీ రూ.4 కొని హెరిటేజ్‌లో రూ.25కు అమ్ముతున్నారు. బత్తాయి రైతు నుంచి రూ.12కు కొని హెరిటేజ్‌లో రూ.40కి అమ్ముతున్నారు. చంద్రబాబు దళారీగా వ్యవహరిస్తున్నారు. గిట్టు బాటు ధర లేక అప్పులు తీరలేక రామయ్య-వజ్రమ్మ అని దంపతులు ఆత్మహత్య చేసుకోవడం మనం చూశాం.

చంద్రబాబు నాలుగున్నరేళ్లుగా బీజేపీతో సంసారం చేశారు. అప్పుడు ప్రత్యేక హోదా గురించి గుర్తుకు రాలేదు. తీరా విడాకులు తీసుకుని మొదటి పెళ్లాం మంచిది కాదు అంటున్నాడు. వెంటనే రెండో పెళ్లాం కోసం పరుగెడుతున్నాడు. ఆ రెండో పెళ్లాం ఎవరో తెలుసా మన రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టిన కాంగ్రెస్ పార్టీ. విశాఖలో మీటింగ్ పెట్టి 40 లక్షల ఉద్యోగాలు అంటాడు. ఎవరికైనా వచ్చాయా అని అడుగుతున్నా? ధర్మపోరాటం అని డ్రామాలు ఆడుతుంటే ఈ రాష్ట్రంలో ధర్మం, న్యాయం బతికుందా అని అడుగుతున్నా? చివరకు గుడి భూముల్ని సైతం చంద్రబాబు వదలట్లేదు. బాబు పాలనలో విద్యార్థుల ఫీజులు విచ్చలవిడిగా పెరిగాయి. బాబు బినామీ కాలేజీల్లో ఇంటర్ చదవాలంటే ఏడాదికి లక్షా ఆరవై వేలు కావాలి. ప్రభుత్వం స్కూళ్లను దగ్గరుండి నిర్వీర్యం చేస్తున్నారు. 20వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదు.









## జగనన్నకు అడుగడుగున జననీరాజనం

### అనకాపల్లి మండల ప్రజలు ఘనస్వాగతం

అనకాపల్లి : ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అనకాపల్లిలో ప్రవేశించిన జగన్ పాదయాత్ర మూడవ రోజు ఊడేరు నుంచి మామిడిపాలెం జంక్షన్ వరకు పాదయాత్ర సాగింది. దారి పొడువున ప్రజలు బారులుతీరి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రజల తమ కష్టాలను జగన్‌అన్నకు విన్నవించుకున్నారు. గుడివాడ అమర్‌నాథ్, వరుదు కళ్యాణి, మళ్లబుల్లిబాబు, ఆళ్ల నాగేశ్వరరావు, గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, తదితరులు ఆయనతోపాటు పాదయాత్రలో అడుగులు కలిపారు. జగన్ వెంట నడిచారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకలు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 28వ వార్డులో గౌరీ కమ్యూనిటీ హాలులో జరిగిన డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 110కి పైగా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరణ ఇస్తున్న అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి.

